AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 142 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 02-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




చరిత్రలో తొలిసారి.. సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!



ఆ రోజు ఏం జరిగిందంటే?: ఆపరేషన్ సిందూర్-ట్రంప్ జోక్యంపై జైశంకర్ వివరణ

## 'నా ప్రధాన అజెండా అదే'

### మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల

కాంగ్రెస్ లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన

రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మీద గౌరవం ఉన్న వాళ్ళు ముందుకు రావాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.




కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మీద గౌరవం ఉన్న వాళ్ళు ముందుకు రావాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో రాజకీయ ఆకాంక్ష ఉన్న వాళు ు, భవిష్యత్తులో %మీరూ% అవ్వాలని అనుకుంటున్నా వాళ్లు ముందుకు రావాలని ఆమె తెలిపారు.కాంగ్రెస్‌లో కార్యకర్తలు నిబద్ధతతో కూడిన వాళ్ళని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు జెండాను నెత్తిన మీద పెట్టుకొని మోసిన మిగతా 2లో

### ట్రంప్ మాటలు ఉత్తివే.. ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా



వాణిజ్య ఒప్పందాన్ని చూపి.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కొట్టి పడేశారు.

ఢిల్లీ: వాణిజ్య ఒప్పందాన్ని చూపి.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కొట్టి పడేశారు.ఐరాసలో జరిగిన మిగతా 2లో

## కొత్త సంస్కృతికి చంద్రబాబు నాంది పలికారు

### చంద్రబాబు గ్రాఫ్ పడిపోయింది

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పై వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయిందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని.. గొప్పలకుపోయి హామీలు ఇచ్చారు.




రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పై వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మిగతా 2లో

## పసుపు బోర్డు ఓకే.. నిధులేవీ?



- కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇబ్బంది కలిగించే లేబర్ కోడ్‌లను అమలు చేయాలని పూనుకుంటున్నదని, దీని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జూలై 9వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పూనుకుంటున్నాయని, ఈ సమ్మెకు వామపక్ష పార్టీలుగా మద్దతు ఇస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.
- కార్మికుల మౌలిక ప్రజాస్వామ్య హక్కులను కుదించడానికి ఉద్దేశించిన కార్పోరేట్ ఎజెండాలో కేంద్రం వెళ తోందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయాలని చూస్తోందని, అందులో లేబర్ కోడ్ లే ప్రధానంగా ఉన్నాయన్నారు మిగతా 2లో

## అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నాం

రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని ఆదేశించాం

ఇంతటి ఘోర ప్రమాదం తెలంగాణలోనే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటిదాకా జరగలేదని పటాన్‌చెరు పాశమైలారం ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

సిగాచి ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడం బాధాకరం.

ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారు.

ప్రమాదం నుంచి 57 మంది బయటపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు చేయడంతో పాటు, ప్రమాదానికి దారితీసిన కారణాలను సమీక్షించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక సీఎస్ (విపత్తు నిర్వహణ), ప్రిన్సిపల్ సెక్రటరీ (కార్మిక), ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆరోగ్యం), అదనపు డీజీపీ (అగ్నిమాపక సేవలు)లతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

ఈ విషయమై ప్రభుత్వం తరఫున మంత్రులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించనున్నారు.

అలాగే.. తీవ్రంగా గాయపడిన వాళ్లకు రూ.10 లక్షల సాయం అందించాలని ఆదేశించాను.

గాయపడి.. కోలుకుని తిరిగి పని చేయలేని స్థితిలో ఉన్నబాధితులకు సైతం రూ.10 లక్షలు కచ్చితంగా ఇప్పిస్తాం.

### సిగాచి మృతులకు కోటి రూపాయల పరిహారం

### పాశమైలారం ఘటనపై ప్రభుత్వ కమిటీ

### సిగాచి ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడం బాధాకరం.

### బాధితులను ఆదుకునేందుకు యాజమాన్యం ముందుకు రావాలి.

సంగారెడ్డి: ఇంతటి ఘోర ప్రమాదం తెలంగాణలోనే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటిదాకా జరగలేదని పటాన్‌చెరు పాశమైలారం ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సిగాచి ఫ్యాక్టరీ ప్రమాద స్థలిని పరిశీలించి.. అధికారులతో సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మిగతా 2లో




## బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడినవన్నీ డ్రామాలే



- బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడినవన్నీ డ్రామాలేనని మరోసారి స్పష్టమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ , భారత ప్రభుత్వం నిపుణుల అంచనా కమిటీ ప్రాజెక్టు ప్రతిపాదకుడికి కొన్ని కీలక సూచనలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన వరదనీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇందుకోసం కేంద్రీయ జల కమిషన్ (సీడబ్ల్యూసీ )తో సంప్రదింపులు జరిపాలని సూచించిందని బండి సంజయ్ కుమార్ తెలిపారు. మిగతా 2లో

## రేపే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు 'ను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు 'ను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.తాజాగా మరోసారి మిగతా 2లో

## భారత్‌తో సరిహద్దు సమస్యపై చర్చించేందుకు సిద్ధం

భారత్‌తో ఉన్న సరిహద్దు సమస్య చాలా 'కాంప్లికేటేడ్' అని, దాన్ని పరిష్కరించడానికి చాలా టైం పడుతుందని చైనా పేర్కొంది



భారత్‌తో ఉన్న సరిహద్దు సమస్య చాలా 'కాంప్లికేటేడ్' అని, దాన్ని పరిష్కరించడానికి చాలా టైం పడుతుందని చైనా పేర్కొంది. అయితే సరిహద్దును నిర్ణయించేందుకు, మిగతా 2లో

## టెహ్రాన్‌కు ఇచ్చేదేమీ లేదు.. మాటలూ లేవు

ఇరాన్ అణు కార్యక్రమం నుంచి బయటకు వస్తే వాషింగ్టన్ నుంచి భారీ మొత్తంలో నజరానాలు అందుతాయన్న వార్తలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొట్టిపారేశారు.



ఇరాన్ అణు కార్యక్రమం నుంచి బయటకు వస్తే వాషింగ్టన్ నుంచి భారీ మొత్తంలో నజరానాలు అందుతాయన్న వార్తలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొట్టిపారేశారు. మిగతా 2లో

## 'పదవులు శాశ్వతం కాదని నాకు తెలుసు'



- బీజేపీ లో చేరినప్పటి నుంచి పార్టీ తనను గౌరవిస్తూనే ఉందని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.
- ఎంపీ పురందేశ్వరి స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఎన్నికయ్యారు. మిగతా 2లో

## అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిలో క్వాంటం వ్యాలీ

అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం

2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యం

ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజాలతో భాగస్వామ్యం

హైటెక్ సిటీ తరహాలో అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రణాళిక

ఆగస్టు 15 నుంచి 100% పౌరసేవలు వాట్సప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు

అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు.

దీనిని 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. దీనిని 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు

### క్షతగాత్రులను పరామర్శించే తీరిక లేదా?

### చికిత్సలో "గోల్డెన్ అవర్" కీలకం




ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం తో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. మిగతా 2లో

## బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి




- విజయవాడలో పది వామపక్ష పార్టీల సమావేశం
- భూసేకరణకు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసనకు వామపక్షాల మద్దతు
- జులై 2 నుంచి గ్రామస్తులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామన్న రామకృష్ణ మిగతా 2లో

# రేపే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తా

ట్రంప్ మాటలు ఉత్తివే.. ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వరుసగా ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు.

## భారత్‌తో సరిహద్దు సమస్యపై చర్చించేందుకు సిద్ధం

బోర్డర్ ప్రాంతాల్లో శాంతిని మెయింటైన్ చేయడానికి చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సమావేశం కోసం చైనా వెళ్లిన సమయంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి డాంగ్ జున్ ఇటీవలే సమావేశమైన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగానే సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా ఇరుదేశాలు అడుగులు వేయాలని రాజ్‌నాథ్ ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే విషయం చెప్పిన చైనా విదేశాంగ శాఖ.. ఇప్పటికే ప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి, అలాగే సరిహద్దు సెటిల్‌మెంట్ కోసం రాజకీయ పరిమితిలు, మార్గదర్శకాలకు ఇరుదేశాలు అంగీకారం తెలిపాయని వెల్లడించింది. అయితే సరిహద్దును నిర్ధారించడం కొంత క్లిష్టమైన వ్యవహారమని, కాబట్టి దీనికి కొంత టైం పడుతుందని తెలిపింది.

## టెహ్రాన్‌కు ఇచ్చేదేమీ లేదు.. మాటలూ లేవు

ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా ట్రూత్‌లో స్పందించారు. "ఇరాన్‌కు నేను ఏమీ ఆఫర్ చేయడంలేదని ఆ బోగస్ డెమొక్రాట్ సెనెటర్ క్రిస్ కూన్స్‌కు చెప్పండి. వారికి బిలియన్ల డాలర్లు ఇచ్చి బాంబు తయారీకి జేసీపీవోఏ ఒప్పందంలా చేయను. ఇరాన్ అణు కేంద్రాలను నాశనం చేసిన నాటి నుంచి చర్చలు కూడా జరపలేదు" అని పోస్టు చేశారు.తమతో దౌత్య పరమైన చర్చలు మొదలు కావాలంటే భవిష్యత్తులో మరే దాడి చేయమని అమెరికా హామీ ఇవ్వాలి అని ఇరాన్ విదేశాంగశాఖ సహాయ మంత్రి మాజిద్ తక్త్ రావంచి డిమాండ్ చేశారు. చర్చలను పునరుద్ధరించాలని ట్రంప్ కార్యవర్గం మధ్య వర్తుల ద్వారా సందేశం పంపిందని బీబీసీకి ఆయన వెల్లడించారు.జూన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేపట్టిన నాటి నుంచి అమెరికా-ఇరాన్ మధ్య అణు కార్యక్రమంపై చర్చలు జరుగుతున్నాయి. ఇక టెల్ అవీవ్ దాడులకు టెహ్రాన్ క్షిపణులతో సమాధానం చెప్పింది. జూన్ 21వ తేదీన అమెరికానే నేరుగా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసి ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగింది.

# పసుపు బోర్డు ఓకే.. నిధులేవీ?

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇబ్బంది కలిగించే లేబర్ కోడ్‌లను అమలు చేయాలని పూనుకుంటున్నదని, దీని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జూలై 9వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పూనుకుంటున్నాయని, ఈ సమ్మెకు వామపక్ష పార్టీలుగా మద్దతు ఇస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.కార్మికుల మౌలిక ప్రజాస్వామ్య హక్కులను కుదించడానికి ఉద్దేశించిన కార్పోరేట్ ఎజెండాలో కేంద్రం వెళుతోందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయాలని చూస్తోందని, అందులో లేబర్ కోడ్ లే ప్రధానంగా ఉన్నాయన్నారు. కీలకమైన జాతీయ వనరులను ముఖ్యంగా రక్షణ, కమ్యూనికేషన్?వంటి వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరించే దిశగా చాలా వేగంగా కేంద్రం ముందుకు వెళుతోందన్నారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమాలను అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని కూనంనేని సాంబశివరావు అన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడినవన్నీ డ్రామాలే

బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడినవన్నీ డ్రామాలేనని మరోసారి స్పష్టమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ , భారత ప్రభుత్వం నిపుణుల అంచనా కమిటీ ప్రాజెక్టు ప్రతిపాదకుడికి కొన్ని కీలక సూచనలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన వరదనీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇందుకోసం కేంద్రీయ జల కమిషన్ (సీడబ్ల్యూసీ )తో సంప్రదింపులు జరిపాలని సూచించిందని బండి సంజయ్ కుమార్ తెలిపారు.అంతేకాకుండా, ఇతర రాష్ట్రాలతో ఉన్న సంబంధిత అంత:రాష్ట్ర అంశాలపైనా సీడబ్ల్యూసీ పరిశీలన జరిపి, అవసరమైన అనుమతులు పొందిన తరువాతే పర్యావరణ ప్రభావ అధ్యయనానికి నిబంధనల టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను రూపొందించే ప్రతిపాదనను ఈఏసీ ముందు సమర్పించాల్సిందిగా సిఫార్సు చేసిందని తెలిపారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలూ సమానమేనని, నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ పక్షాన మొదటి నుండి తాము ఇదే చెబుతున్నామన్నారు. అయినా బీజేపీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి విష ప్రచారం చేశాయన్నారు.

## 'పదవులు శాశ్వతం కాదని నాకు తెలుసు'

బీజేపీ లో చేరినప్పటి నుంచి పార్టీ తనను గౌరవిస్తూనే ఉందని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఎంపీ పురందేశ్వరి స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఎన్నికయ్యారు.ఈ క్రమంలో ఆయనకు బీజేపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏపీ నూతన అధ్యక్షుడిగా మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవం సభలో పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2013లో బీజేపీలోకి వచ్చినట్లు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షురాలిగా రెండేళ్లలో పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశానని ఆమె పేర్కొన్నారు. ఈ తరుణంలో ఎందరో పెద్దలను స్ఫూర్తిగా తీసుకున్నట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. పట్టుదలతో వారి అడుగుజాడల్లో నడిచానన్నారు. స్వలాభాపేక్ష అనేది నేను ఎప్పుడూ చూడలేదు. కొన్ని నిర్ణయాలు నచ్చకున్నా.. అధిష్టానంతో ఏకిభవించాను. ఈ క్రమంలో రెండేళ్లలో తనను ప్రోత్సహించిన వారికి, అలాగే తనను ప్రతిఘటించిన వారికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

# బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి

సోలార్ విద్యుత్ పరిశ్రమ కోసం ఉలవపాడు వద్ద చేపట్టిన బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. విజయవాడలోని దాసరి భవన్‌లో నిన్న పది వామపక్ష పార్టీల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. అలాగే ఉలవపాడు వద్ద చేపట్టిన బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరసనకు వామపక్ష పార్టీలు సంఘీభావం ప్రకటించాయన్నారు. జులై 2న ఆ గ్రామాల్లో పర్యటించి వారికి మద్దతుగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటామని తెలిపారు.ప్రజలపై భారం పడే సోలార్ విద్యుత్ ఒప్పందాలను ఆదానీతో రద్దు చేసుకోవాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇండోసోల్, గ్రీన్ కో కంపెనీలు జగన్ బినామీలని ఆరోపించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ కంపెనీలకే భూములు కట్టబెట్టాలని చూడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

## ఆ రోజు ఏం జరిగిందంటే?

భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఆ ప్రచారాన్ని ఆయన పూర్తిగా ఖండించారు. కాల్పుల విరమణ ఒప్పందం వెనుక జరిగిన అసలు వాస్తవాలను ఆయన ఒక అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే 'న్యూస్‌వీక్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ, మే 9వ తేదీ రాత్రి జరిగిన పరిణామాలను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఆ సమయంలో నేను ప్రధానితో పాటే ఉన్నాను. పాకిస్థాన్ నుంచి భారత్‌పై పెద్ద ఎత్తున దాడి జరిగే ప్రమాదం ఉందని వాన్స్ హెచ్చరించారు. ఒకవేళ పాక్ దుస్సాహసానికి పాల్పడితే అందుకు తగిన రీతిలో, దీటుగా బదులిస్తామని మోదీ ఆయనకు స్పష్టం చేశారు" అని జైశంకర్ తెలిపారు.

## చరిత్రలో తొలిసారి.. సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సుప్రీంకోర్టు ఒక బలమైన ముందడుగు వేసినట్లయింది.ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ జూన్ 24న సుప్రీంకోర్టు ఒక అంతర్గత సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, రిజర్వేషన్ల విధానం జూన్ 23, నుంచే అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ప్రకారం, కోర్టులో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం, ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా వర్తిస్తుంది. ఈ రిజర్వేషన్ల అమలు కోసం రూపొందించిన 'మోడల్ రిజర్వేషన్ రోస్టర్', సంబంధిత రిజిస్టర్ల వివరాలను కోర్టు అంతర్గత నెట్‌వర్క్ అయిన 'సుప్‌నెట్'లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నాం

మాట్లాడారు. సిగాచి ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడం బాధాకరం. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారు. ప్రమాదం నుంచి 57 మంది బయటపడ్డారు. అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నాం. చనిపోయినవారి కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని ఆదేశించాను. ఈ విషయమై ప్రభుత్వం తరఫున మంత్రులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించనున్నారు. అలాగే.. తీవ్రంగా గాయపడిన వాళ్లకు రూ.10 లక్షల సాయం అందించాలని ఆదేశించాను. గాయపడి.. కోలుకుని తిరిగి పని చేయలేని స్థితిలో ఉన్నబాధితులకు సైతం రూ.10 లక్షలు కచ్చితంగా ఇప్పిస్తాం. తక్షణ సాయం కింద తెలంగాణ ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు రూ.లక్ష, గాయపడినవాళ్లకు రూ.50 వేలు అందిస్తాం. బాధితులను ఆదుకునేందుకు యాజమాన్యం ముందుకు రావాలి.బాధిత కుటుంబాలను ప్రభుత్వం మానవత్వంతో అన్ని విధాల ఆదుకుంటుంది. మృతుల్లో తమిళనాడు, బీహార్, జార?ండ్ వాసులు అధికంగా ఉన్నారు. మృతదేహాల స్వస్థలాల తరలింపునకు కూడా ప్రభుత్వం సాయం అందిస్తుంది. మృతుల కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుంది.ఇలాంటి ప్రమాదం తెలంగాణలో ఇప్పటిదాకా జరగలేదు. యాజమాన్యాలు ఇక నుంచి భద్రతపై ఫోకస్ చేయాలి. ప్రమాదాలను నివారించాలి. ప్రమాదాలు జరగకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. నిర్లక్ష్యం ఉంటే కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయి. ఇప్పటకే ప్రభుత్వం తరఫున అత్యున్నత దర్యాప్తు జరిపిస్తున్నాం అని సీఎం రేవంత్ అన్నారు.పాశమైలారం పారిశ్రామిక వాడలో నేడు జరిగిన భారీ ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది.ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు చేయడంతో పాటు, ప్రమాదానికి దారితీసిన కారణాలను సమీక్షించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక సీఎస్ (విపత్తు నిర్వహణ), ప్రిన్సిపల్ సెక్రటరీ (కార్మిక), ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆరోగ్యం), అదనపు డీజీపీ (అగ్నిమాపక సేవలు)లతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.ఈ కమిటీ పాశమైలారం దుర్ఘటనను పరిశీలించడంతో పాటు, ఇలాంటివి పునరావృతం కాకుండా నిరోధించే మార్గాలపై ఒక నివేదికను కూడా సమర్పిస్తుంది. మరోవైపు ప్రమాద మృతుల సంఖ్య 14కు చేరింది. శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో మరో 35 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది.మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. తాజా పరిస్థితులను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

# అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిలో క్వాంటం వ్యాలీ

విజయవాడలో నిర్వహించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళజాతి సంస్థల ప్రతినిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా మార్చాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

### హైటెక్ సిటీ స్ఫూర్తితో ముందుకు

ఈ సందర్భంగా తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ఐటీ పరిశ్రమ ప్రాముఖ్యతను గుర్తించి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో చర్చించాను. పీపీపీ పద్ధతిలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భవిష్యత్తులో భారత్ అతిపెద్ద ఐటీ హబ్‌గా మారుతుందని నేను అప్పుడే చెప్పాను" అని వివరించారు.

పాలన, వ్యవసాయంలో క్వాంటం టెక్నాలజీ

క్వాంటం కంప్యూటింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి వివరిస్తూ, ఇది కేవలం ఒక కంప్యూటర్‌ను తీసుకురావడమే కాదని, దాని ద్వారా పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తామని అన్నారు. "వ్యవసాయంలో నేల తేమ, ఎరువుల వాడకం వంటి అంశాలను పర్యవేక్షించడానికి, ప్రభుత్వ సేవలను వేగంగా ప్రజలకు అందించడానికి క్వాంటం టెక్నాలజీ ఎంతో అవసరం. ఇప్పటికే ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వంద శాతం సేవలను వాట్సప్ ద్వారానే అందించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. సీసీ కెమెరాలు, సెన్సార్ల ద్వారా వచ్చే రియల్ టైమ్ డేటాను విశ్లేషించేందుకు ఈ టెక్నాలజీ కీలకం కానుందని చెప్పారు.

స్టార్టప్‌లకు, పెట్టుబడులకు ఆహ్వానం

క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లకు అపార అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బహుళజాతి కంపెనీలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. "పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి టెక్నాలజీయే సరైన మార్గం. హైదరాబాద్‌లో నిర్మించిన హైటెక్ సిటీ వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో 75 శాతం అక్కడి నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ కూడా దేశానికే మార్గదర్శకంగా నిలవాలి" అని ఆకాంక్షించారు.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును విజయవంతం చేసే బాధ్యతను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అప్పగించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్‌తో కలిసి వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌ల స్టాళ్లను పరిశీలించారు.సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు స్వాగతించారు. కేంద్ర జలసంఘం, ప్రాజెక్టు గోదావరి నదీ జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పును పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ, నాయకులు ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అటు కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తి వివరాలు, ఆధారాలతో నిలదీయడం వల్లే కేంద్రం దిగివచ్చిందని పేర్కొన్నారు. ఇది తమ పార్టీతోపాటు తెలంగాణ ప్రజల విజయం అని అన్నారు. బనకచర్ల పేరిట తెలంగాణ గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టు అని తెలియజేశారు.

# 'నా ప్రధాన అజెండా అదే'

వాళ్ళని ఆమె తెలిపారు. ప్రతి జిల్లాలో వాళ్ల తపన చూస్తే ఎంతో అభిమానం కలిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. గ్రౌండ్ లెవల్‌లో మంచి నాయకత్వం ఉంటే ఆదరించే ప్రజలు కోట్లలో ఉన్నారు. కోట్ల మంది ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మంచి పార్టీ అని.. అధికారంలో ఉంటే మంచి చేస్తుంది అని నమ్మకంగా ఉన్నారని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఎంతో మంది త్యాగాల పునాది కాంగ్రెస్ సోనియా గాంధీ తన పదవిని త్యాగం చేసి పార్టీని నడిపించింది. రాహుల్ గాంధీ నేటికి ప్రజల కోసం కొట్లాడుతున్నారు. ఇవన్నీ ప్రజలకు నమ్మకం కలిగించే అంశాలు అని తెలిపారు.ఇవన్నీ ఉన్నా పార్టీ దగ్గర రిసోర్సెస్ లేవు. కాంగ్రెస్ పార్టీ దగ్గర రిసోర్సెస్ ఉంటే రాష్ట్రంలో పెద్ద ఫోర్స్ గా ఎదగగలదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు గౌరవించే వాళ్ళు, ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకొని వెళ్ళే వాళ్ళు,%ూ=% ఆశయాలను నిలబెట్టే వాళ్లు కాంగ్రెస్ ఆహ్వానిస్తుంది. చేరికలకు నేను పూచి. నాకు కాంగ్రెస్ అభివృద్ధి ఒక్కటే అజెండా. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావాలి. దేశంలో రాహుల్ ప్రధాని అవ్వాలి. ఆంధ్రాలో కాంగ్రెస్ అధికారంలో వస్తే విభజన హామీలు అమలు అవుతాయి. ప్రజాసేవ చేయాలని అనుకున్న వాళ్ళు ముందుకు రండి చివరి నిమిషంలో వచ్చి టికెట్ తీసుకోవడం కరెక్ట్ కాదు. ఇప్పటి నుంచి పోరాటాలు చేస్తేనే ఎన్నికల నాటికి నాయకుడుగా ఎదుగుతారు. మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు.కాంగ్రెస్ పార్టీలోనే స్వేచ్ఛ ఉంది. భాష, ప్రాంతం అని విభేదాలు ఉండవు. ఏ సమస్య వచ్చినా ఢిల్లీ దాకా చెప్పుకునే స్వేచ్ఛ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నడపాలి అంటే రిసోర్సెస్ కావాలి. ఏ పార్టీ అయినా నడవాలి అంటే అన్ని రకాల రిసోర్సెస్ కావాలి. కాంగ్రెస్ దగ్గర రిసోర్సెస్ మినహా అన్ని ఉన్నాయి. అందరం కలిసి బెటర్ ఇండియా చేద్దాం. ఆంధ్రా రాష్ట్ర విభజన కాంగ్రెస్ ది తప్పు కాదు ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాష్ట్ర విభజన చేయలేదు. అందరూ ఒప్పుకుంటేనే రాష్ట్ర విభజన జరిగింది. చిన్నమ్మ అని చెప్పి బీజేపీ రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది. విభజన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాలేదు. అప్పుడే కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉంటే విభజన హామీలు నెరవేరేవని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉండేది. రాజధాని నిర్మాణం అయ్యేదని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు.రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# కొత్త సంస్కృతికి చంద్రబాబు నాంది పలికారు

కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయిందని విమర్శించారు. సుపరిపాలనకు కాదు.. దుర్మార్గమైన పాలనకు తొలి అడుగు పడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల సమయంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని.. గొప్పలకుపోయి హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక హామీలపై కూటమి నేతలు మాట తప్పుతున్నారని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రాన్ని దోచుకునే పనిలో ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఘోరంగా విఫలం అయ్యారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో విద్యా వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని.. విద్యార్థులు, ప్రజలు సంతోషపడ్డారని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థ మళ్లీ భ్రష్టు పెట్టే రోజులు వచ్చాయని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెట్టి భయపెట్టాలనే కొత్త సంస్కృతికి చంద్రబాబు నాంది పలికారని అంబటి రాంబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని నిన్నటి పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్దాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారు" అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.2014-2019 మధ్య జనాన్ని మోసం చేసినందునే 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓటమి పాలయ్యారు. రైతు రుణమాఫీ సహా ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. అందుకే జనం ఓడించారు. 2024లో గెలిచాక కూడా మళ్ళీ జనాన్ని మోసం చేస్తున్నారు. జగన్ ఖజానాని ఖాళీ చేశారనీ అందుకే సంక్షేమాలను అమలు చేయలేదని అబద్దాలు మొదలు పెట్టారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులన్నీ లోకేష్ కమీషన్లు తీసుకుని టెండర్లు పిలుస్తున్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసి అమరావతి నిర్మాణం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ ఒక్క ఏడాదే దుర్మార్గపు పాలన చేశారు. రానున్న రోజుల్లో ఇంకా పరమ దుర్మార్గపు పాలన చేస్తారు" అంటూ అంబటి రాంబాబు మండిపడ్డారు."గంజాయి ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కుప్పంలోనే ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే ఏం చేశారు?. డైలాగులు చెప్పినంత సీరియస్‌గా పరిపాలన చేయటం లేదు. లోకేష్ కు సిగ్గు ఉంటే టెన్త్ మూల్యాంకనం తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లోకేష్‌కు అలాంటి సిగ్గు లేదు. చంద్రబాబు చేతిలో పాలన లేదు.. అంతా లోకేషే. ఇన్నేసి దుర్మార్గాలు చేస్తూ సుపరిపాలన అని ఎలా చెప్తారు?" అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు."జగన్ అంటే చంద్రబాబుకు విపరీతమైన ఈర్ష్య, భయం. కూటమి ఎమ్మెల్యేల గ్రాఫ్ పడిపోతోందని ఎల్లో మీడియానే చెప్తోంది. ఎమ్మెల్యేలేమో చంద్రబాబు గ్రాఫే పడిపోయిందని చెప్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవటం ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికే పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారు. ఎండీయూ వాహనాలు, వాలంటీర్లను తొలగించి సామాన్యులను కూడా వేధిస్తున్నారు. చంద్రబాబు మాటలను ఆయన పార్టీ వారే వినిపించుకోవటం లేదు. చంద్రబాబుకు తెలియకుండా 15 మంది ఎమ్మెల్యేలు విదేశాలకి వెళ్లిపోయారంటే ఆయనకు పార్టీ మీద ఏమాత్రం పట్టు లేదని తేలిపోయిందిజగన్ నెల్లూరు వెళితే టీడీపీ వారికి ఏంటి ఇబ్బంది?. హెలికాప్టర్ కాకపోతే కారులోనో లేదంటే నడుచుకుంటూ అయినా వెళ్తారు. జగన్‌కు 40 నుండి 60 శాతం ఆదరణ పెరిగింది. ఇది టీడీపీ సర్వేలోనే తేలిందని చంద్రబాబు, లోకేష్, పవన్ మాటలు వింటుంటేనే అర్థం అయింది. అందుకే జగన్ పర్యటనలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబుకే ఊడిగం చేస్తానని పవన్ అంటున్నారు. వ్యతిరేకత పెరిగితే కూటమికైనా ఓటమి తప్పదు. జగన్ని కట్టడి చేయటానికే ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకోవటం నీచ సంస్కృతి" అంటూ అంబటి రాంబాబు దుయ్యబట్టారు. ఎవరూ ఈ విషయంపై అనవసరమైన సమస్యలు సృష్టించొద్దు' అని ఖర్గే స్పష్టంచేశారు. అయితే ఈ వ్యాఖ్యలతో తను పార్టీ హైకమాండ్ కాదనే సంకేతాలను ఆయన ఇచ్చినట్లు పలువురు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ మరోసారి కాంగ్రెస్, ఖర్గేను టార్గెట్ చేస్తూ విమర్శల వర్షం కురిపిస్తోంది.కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఇదే విషయంపై స్పందిస్తూ.. అసలు ఈ హైకమాండ్ ఎవరని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ హైకమాండ్ ఒక భూతం లాంటిది. ఎవరికీ కనిపించదు, వినిపించదు. కానీ అందరికీ తెలుస్తుంటుంది. ఇంతకాలం ప్రజలంతా హైకమాండ్ అనుకున్న కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూడా అదే చెప్తున్నారు. తను హైకమాండ్ కాదంటున్నారు' అంటూ ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. కర్ణాటక అసెంబ్లీలో విపక్ష నేత ఆర్ అశోక కూడా ఖర్గేపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ మరోసారి 'యాక్సిడెంటల్' నేతను దేశానికి అందించిందంటూ చురకలేశారు. 'అప్పట్లో మన్మోహన్ సింగ్‌కు కుర్చీ ఉన్నా.. అధికారం ఉండేది కాదు. ఇప్పుడు 'యాక్సిడెంట్' ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే పరిస్థితి కూడా అదే. పార్టీ ప్రెసిడెంట్ అయినా గర్వంగా హైకమాండ్ ఏం ఆలోచిస్తుందో తనకు తెలియదని అనడం విడ్డూరంగా ఉంది.

# ట్రంప్ మాటలు ఉత్తివే.. ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా

ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వరుసగా ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని చూడలేకే అక్కడ పర్యాటకాన్ని దెబ్బతీయాలనే కుట్రతో ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని అన్నారు. అటువంటి ఉగ్రవాదులను పాక్ పోషిస్తూ.. వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని మండిపడ్డారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుగట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారని.. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉంటారో.. ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ సరిహద్దు ఉగ్రవాదంలో పీకల్లోతు కూరుకుపోయిందని తెలిపారు. ఉగ్రవాదులు, వారికి సహకరించే ప్రభుత్వాలకు భారత్ తగిన శిక్ష విధిస్తుందని అన్నారు. భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతల విషయంలో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తంచేసినప్పటికీ దాయాది దేశం భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజలను రక్షించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు.

అఖండ భూమి
బుధవారం 02-07-2025

# కృష్ణమ్మ జన్మదిన వేడుకల్లో నాయకుల సందడి









ప్రజాసేవే ధ్యేయంగా అడుగులు వేస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

**పార్టీ నిబద్ధతకు ప్రతిరూపం గుడిసె కృష్ణమ్మ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఆదోని టిడిపి మాజీ ఇంచార్జిగా సేవలందించిన గుడిసె ఆది కృష్ణమ్మ జన్మదిన వేడుకలు మంగళవారం ఆమె స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, మాజీ ఎంపీపీ బడాయి పంపాపతి, రాష్ట్ర టిడిపి నాయకులు ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, సౌదీ రవూఫ్, సింహం నాగేంద్ర ఎక్స్ ఎంపీపీ మురళి గుడిసె శ్రీరాములు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ 2004లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ, కృష్ణమ్మ ప్రజాసేవలో నేటికీ ముందుంటూ, పార్టీకి విశేషంగా సేవలందించారని కొనియాడారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ మహిళగా ఆమె రాజకీయం ఎంచుకోవడం అభినందనీయమని, ఆమె సేవల వల్లే గతంలో ఫుడ్ కమిషన్ సభ్యురాలిగా అవకాశం దక్కిందన్నారు. 2024లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి పార్టీకి కష్టపడ్డ ఆమెను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడాన్ని పార్టీకి అంకితభావంతో చేసిన సేవల ఫలితంగా పేర్కొన్నారు. రక్తదాన శిబిరం, అన్న క్యాంటీన్‌లలో భోజన వసతితో సేవా కార్యక్రమాలు నిర్వహించగా, త్వరలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని కృష్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు, ఎక్స్ ఎంపీపీ మురళి, ఎక్స్ ఎంపిటిసి ఎక్స్ సర్పంచ్ కపటి మాధవ్ , ఎక్స్ కౌన్సిలర్ మారుతి టిడిపి సీనియర్ నాయకులు మారుతీ రావు, ఎక్స్ ఎంపీటీసీ ఆరెకల్ తిమ్మారెడ్డి బజారప్ప, బంగారయ్య హుస్సేన్ అప్ప సాదిక్ వలి వీఎం గోపాల్ ఓంకార్ గణేష్ ఎల్లప్ప మల్లయ్య బంగారు బాబు సుంకన్న, సవారీ, కుప్పగల్లు హనుమంతు, తిమ్మప్ప, అంజి పెసలబండ పురుషోత్తం, కాసిం అశోక్ చిన్నస్వామి, దస్తగిరి రాజు ఆంజనేయులు, బాలు, అసేన్ భాష , భగవాన్ సింగ్ గజరాజు సింగ్ సంతికుల్లోడు రాఘవరెడ్డి రఘు మహాలింగ మాంత్రికి మునిస్వామి వెంకటేష్ గజేంద్ర వీరేష్ భరత్ కుమార్ రామకృష్ణ, దేవేంద్ర ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంఖవరం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎపి ఫుడ్ కమీషన్ సభ్యులు









## హైస్కూలు, మోడల్ స్కూలు, అంగన్ వాడి కేంద్రాల్లో ఆహార పదార్థాల తనికీలు..

**శంఖవరం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని నెల్లిపూడి, శంఖవరం గ్రామాల్లో ఎపి ఫుడ్ కమీషన్ సభ్యులు ఇ లక్ష్మీరెడ్డి, జె కృష్ణ కిరణ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. నెల్లిపూడిలోని 2వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో తనికీలు చేసి, రికార్డులను పరిశీలించారు. శంఖవరంలోని 4వ నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో ఆహార పదార్థాలను తనికీ చేసి, రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపించినట్లు కనబడుతుందని, వీటిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని, సూపర్వైజర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసు ఇవ్వమని ఐసిడిఎస్ సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మిని ఫుడ్ కమీషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి ఆదేశించారు. అనంతరం శంఖవరంలోని జెడ్పీ హైస్కూలుకు చేరుకున్న కమీషన్ సభ్యులు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాలను విస్తృతంగా పరిశీలించారు. ఈ భోజనాలలో రైస్ పెద్ద సైజ్ లో ఉండడం, చెట్నీలో పోపులు లేకపోవడంతో పుల్లగా ఉండడాన్ని, కోడి గుడ్లు నాసిరకంగానూ, చిట్లిపోయి ఉండడాన్ని గుర్తించారు. దీనిని ఎవ్వరు తయారు చేస్తున్నారని ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరమ్మను వివరాలు అడుగగా, బెండపూడికి చెందిన అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ నుండి సరఫరా అవుచున్నాయని వెల్లడించారు. గుడ్లను పాఠశాల ఆవరణలోనే ఉడికించే ఏర్పాట్లు చేయాలని, సన్నబియ్యం వాడే విధంగా చర్యలు చేపట్టాలని ఎఎస్ఓ ప్రసన్నలక్ష్మి, పెద్దాపురం డివైఇఓ ప్రభాకర శర్మలను ఆదేశించారు. అనంతరం సమీపంలోని ఎపి మోడల్ స్కూలులో గల హాస్టలులోని వంటగదిని, ఆహార పదార్థాలను తనికీ చేసారు. సన్నబియ్యం ఆహారంగా అందించడం, కూర నాణ్యతతో ఉండడాన్ని గుర్తించి అభినందించారు. స్టోర్ లోని పాల ప్యాకెట్లను గడువు లోపునే వినియోగించాలని, కంది పప్పు, శనగలు, చక్కీలను పరిశీలించారు. చక్కీ ప్యాకెట్లపై ముగింపు తేది లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత సరఫరాదారుకు విషయం తెలిపి, తక్షణమే తయారు తేది, ముగింపు తేది తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ వీర్రాజు, వార్డెన్ లకు సూచించారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, కృష్ణ కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు తమ పర్యటన కొనసాగుతుందని, ప్రభుత్వం ఎంతో మంచి లక్ష్యంతో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత, ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. ఆయా పాఠశాలల్లో గుర్తించిన లోపాలను, వాటిని సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవడమే తమ పర్యటన ముఖ్యోద్దేశమన్నారు. మలి విడతలో ఏజన్సీ గ్రామాల్లో గల హాస్టళ్ళను తనిఖీ చేయన్నున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో కాకినాడ డివైఇఓ ఎన్ వెంకటేశ్వరరావు, ఏఎస్టీ భానుప్రియ, ఎంఇఓ ఎస్వీ రమణ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృ బాష లోనే ఎఫ్ ఐ ఆర్ , ఛార్జిషీట్ లను అమలు చేయాలి

## పిర్యాదుల మేరకు కేసు నమోదుకు మాత్రమే పోలీస్ అధికారికి అధికారాలు వుండాలి.



**రాజమహేంద్రవరం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ప్రతి జిల్లా లోను నేర పరిశోధనకు సంబందించిన శాస్త్రీయ పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి .ప్రభుత్వం హామీ ఇచ్చిన పోలీస్ సెలవు దినాలను తక్షణమే అమలు చేయాలి మేడా శ్రీనివాస్ , కోరారు , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్. నేర పరిశోధన కై జ్యూడిషియరి పోలీస్ లను నియమించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూచించారు.. పిర్యాదుల మేరకు మాత్రమే ఎఫ్ ఐ ఆర్ లను నమోదు చేసే అధికారం ఉండాలని , అది కూడా మాతృ బాష లోనే వుండే వుండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సంస్కారణలను అమలు చేయాలని , కేసులకు సంబందించిన పూర్తి ప్రక్రియ అంత మాతృ బాష లోనే అమలు జరిగే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం అమలవుతున్న ఎఫ్ ఐ ఆర్ (154 సి ఆర్ పి సి)ఆంగ్ల విధానాలతో బాధితులు అనాదిగా మోసపోతున్నారు . ముద్దాయిలు తప్పించుకుంటున్నారు . అమాయక ముద్దాయిలు బలై పోతున్నారు . ప్రభుత్వ న్యాయవాదులు, వాది, ప్రతివాదుల న్యాయవాదులు న్యాయాన్ని గెలిపిస్తున్నారో , అమ్మేస్తున్నారో వాది, ప్రతి వాదులకు అర్థం కావటం లేదు, ముద్దాయిలకు, అమాయక ముద్దాయిలకు ఏమి జరిగిందో ఎలా గెలిచామో, ఎలా ఒడి పోయమో అర్థం కాని పరిస్థితులు ఆంగ్ల నేర పరిశోదన విధానాలు నిత్యం సమాజాన్ని వెంటాడుతు వేదిస్తున్నాయి . నేటి ఆంగ్ల నేర పరిశోధన ఎక్కువ శాతం తప్పులు చేసే వారికి, నేరస్తులకు, ఆర్ధిక నేరగాళ్లకు మాత్రమే అనువుగా ఉందనే అపోహలు సామాన్య ప్రజల హృదయాలను నిత్యం వేదిస్తున్నాయి. నేటి నేరపరిశోదన విధానాలు అంటే చట్టంతో వేధించటం.న్యాయంతో శిక్షిటంగా అమలు జరుగుతుంది . రాజ్యాంగ బద్ధమైన హక్కులకు, స్వేచ్ఛ కు మన వ్యవస్థలో విలువ లేకుండా పోతుందని , సగటు పౌరులు నేడు నేరస్తులకు ఒక రకంగా భయపడుతున్నారు . చట్టం , న్యాయాలను ఆశ్రయించటానికి మరో విధంగా భయపడుతున్నారు. రక్షణ పొందగలమనే నమ్మకం సామాన్యులకు లేక పోతుందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. పోలీస్ శాఖ కు కేవలం బాధిత పిర్యాదు మేరకు విచారణ జరిపి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే అధికారం మాత్రమే ఉండాలని , కేసు పూర్తి దర్యాప్తుతో ఛార్జిషీట్ దాఖలు చేసే సర్వోన్నత అధికారం సాధారణ పోలీస్ కు సంబంధం లేని ఒక ప్రత్యేక జ్యూడిషియరీ పోలీస్ శాఖ ను ఏర్పాటు చేయాలని , ప్రస్తుత విచారణ ప్రక్రియ గమనిస్తే అర్ధవంతంగా సామాన్యుల జీవితాలు ముగిసి పోతున్నాయి . చట్టం కాపాడుతుంది . న్యాయం రక్షిస్తుంది అనే నమ్మకం పౌరులు రోజు రోజు కు కోల్పోతున్నారు . హక్కుతో కేసు కట్టించుకోవటం సగటు భారతీయుడికి సాధ్యం కాని పనిగా వుంది . ఒక బాధితుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయాలంటే ఖచ్చితంగా ఒక స్థానిక నేత అండ అయినా వుండాలి . లేకుంటే సొమ్ములు అయినా ఉండాలి. ఇవి ఏమి లేకుంటే న్యాయం పొందటం ఎడారిలో బావి వంటిదేనని , ప్రస్తుత సమాజంలో సంఘ విద్రోహులు కన్నా కొంతమంది పాలకులను , పోలీస్ లను చూస్తేనే ప్రజలు భయపడుతున్నారు . పోలీస్ పనితీరుకు భయపడి ఎందరో బాధితులు, అబాగ్యులు పోలీస్ స్టేషన్ కు వెళ్ళటానికి భయండి ఇంట్లోనే బిక్కు బిక్కు మంటు భయంతో జీవిస్తున్నారు . సాధారణ నేరాలకు సంబంధించి కేసు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే హాక్కు మాత్రమే పోలీస్ లకు కల్పించి , కొన్ని క్రూర నేరాలకు సంబంధించి రేపిడ్ పోలీస్ స్టేషన్ల ను ఏర్పాటు చేస్తే కొంతమేరకు శాంతి భద్రతలు సజావు స్థితికి వస్తాయేమో నని ప్రభుత్వం పరిశీలన చేయాలి . మెరుగైన సంస్కరణ లుతో పోలీస్ విధానాలను ప్రవేశ పెట్టాల్సిన అవసరం వుందని మేధావులు, మంచి పాలకులు గుర్తించాలని ఆయన కోరారు. నిజమైన నేరాలు బుజువు కావటానికి ప్రతి జిల్లా లోను నేర పరిశోధన శాస్త్రీయ పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ప్రస్తుత పరిస్థితుల్లో నేరస్తులు భయట దర్జాగా వుంటున్నారు. నిర్దోషులు జైళ్ళ లో వుంటున్నారు . నేర ఘణాంకాల ప్రకారం మొత్తం ఖైదీల సంఖ్య 5 లక్షల 73 వేలుగా ఉండగా 4 లక్షల 37 వేల మంది బెయిల్స్ లేకుండా జైళ్ళలో మగ్గి పోతున్నారు . 24 వేల మందిపై విచారణలే ముగియలేదు. గత 5 ఏళ్లుగా 11 వేల మంది మంది న్యాయం అందక మగ్గి పోతున్నారు . ప్రస్తుత సాధారణ పోలీసు లకు నేర పరిశోధన లో కనీస పరిజ్ఞానం కూడా లేక పోతుంది . పోలీస్ లు కేసులు కడుతున్నారు.న్యాయస్థానాల్లో పోలీస్ కేసులు వీగి పోతున్నాయి . సాధారణ పోలీస్ లు దాఖలు చేసే చార్జషీట్ లన్ని డీటేక్టివ్ కథలు వలే ఒకే కథ అన్ని కేసుల్లోను నడుస్తుంది . వాస్తవ నేర ఘటన దర్యాప్తు నివేదికలో మచ్చుకు సైతం కనపడదు. ప్రత్యేక్ష నేరాలను మన పోలీస్ లు చీకటి నేరాలుగా భూ స్థాపితం చేసేస్తున్నారు . నేరం మాత్రం సజీవం గానే ఉంటుంది . నేరం ఒకటైతే, ధర్యాప్తు నేరం మరోలా ఉంటుంది . ఇక న్యాయం అందని ద్రాక్ష గానే మిగిలి పోతుంది . ఆటవిక పాలనతో నేరాన్ని సామాజిక న్యాయం అనే భ్రమలో బ్రతకటానికి ప్రజలను కట్టు బానిసలుగా మార్చేసారు . మన ఓట్లు వేసి ఎన్నుకునే నేతకు రాజ్యాంగంపై అవగాహన ఉండదు. ప్రభుత్వ ఉద్యోగికి చట్టం తెలియదు. అవినీతి మాత్రమే నేరగాడిని , నిర్దోషిని సాశిస్తుందనేది మాత్రమే నిజం అని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. పోలీస్ లకు పని ఒత్తిడి కావొచ్చును , అధికారుల ఒత్తిడి, వేధింపులు కావొచ్చును ఏదో ఒక కారణం చేత కానిస్టేబుల్ నుండి ఎస్ ఐ వరకు భరించలేని మానసిక ఒత్తిడికి గురవుతూనే వుంటున్నారు . ఆ విధమైన ఒత్తిడిలో విధులు నిర్వహించే సమయంలో కాస్త చికాకు, అసహనం ఏర్పడటం సహజ లక్షణం . అలాంటి పరిస్థితుల్లో ఫిర్యాదులు కోసం వచ్చే బాధితులు పట్ల సరైన రీతిలో స్పందించక కాస్త క్రూరంగా కనపడుతుంటారు . అనేక సందర్భల్లో పాలకులు పోలీస్ లకు వారం సెలవులు ప్రకటిస్తాం అంటు వారిని దగా చేస్తున్నారు . ఇప్పటికైనా పోలీస్ లకు పాలకులు చేసిన ఓగ్దానం మేరకు వారం సెలవులు ప్రకటించి పోలీసుల మానసిక ఒత్తిడి లేని మంచి వాతావరణాన్ని కల్పించాలి . ప్రస్తుతం అమలవుతున్న బూజు పట్టిన నేర పరిశోదన విధానాల్లో మెరుగైన సంస్కరణలతో సాధారణ పోలీస్ లకు ఎఫ్ ఐ ఆర్ వరకు మాత్రమే అధికారం వుండే విధంగాను, నేరం తీవ్రతను బట్టి అరెస్ట్ లకు రేపిడ్ పోలీస్ లను, ఛార్జిషీట్ దాఖలు కోసం జ్యుడిషియరి పోలీస్ ను మూడు విభాగలుగా ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు దృష్టి సారించాలి . మరిన్ని సంస్కరణలు అవసరం మేరకు అమలు చేసే విధంగా ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ, నిఘా బృందాల నివేదికలు యుద్ధ ప్రాతిపదిక సిద్దం చేస్తుండాలి . భారతదేశంలో రాజ్యాంగం , చట్టాలు అమలు కావటం లేదు . న్యాయంస్థానాల్లో న్యాయం ఖరీదైనాదిగా బాధితులను వేధిస్తుంది. చట్టాలు అమలు కాని సమాజం . హక్కులు పొందలేని పౌరులు లతో కట్టడి చేయలేని ప్రజా తిరుగుబాటు పురుడు పోసుకుంటాయాన్ని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు .సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు .ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్, మేడిచర్ల శ్రీనివాసరావు, సుంకర వెంకట భాస్కర రంగారావు , ముప్పన రమేష్ , ఆకుల మణికాంత్ , కారుమూరి యుగంధర్, పసుపులేటి వీర్రాజు , చల్లా సాంబశివరావు , చల్లా అఖిల్ , పెదిరెడ్డి కొండలరావు, మాసా అప్పాయమ్మ , మాసా సుభద్ర , మాసా కుశలయ్య , అడపా శేషగిరి, తదితరులు పాల్గొని యున్నారు .

# పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా. బడిపాటి లక్ష్మణ్



**పుల్లలచెరువు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరి క్షన్ బాబు ఆధ్వర్యంలో ఎర్ర గొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేశారు. ఈ సొసైటీ కి నియోజకవర్గ అధ్యక్షునిగా చేదురి లక్ష్మయ్య బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలో పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పుల్లలచెరువు మండలం. పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా బడిపాటి లక్ష్మణ్ నియమించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎరి క్షన్ బాబు. మరియు పాస్టర్ వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షుడు లక్ష్మయ్య. కు కృతజ్ఞతలు తెలిపారు . పుల్లలచెరువు మండల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుని. లక్ష్మణ్ నీ పాస్టర్ రావూరి. ఆనందరావు. బందెల కృపారావు బందెల పేతురు. వీరదాసు సామేలు బంక అబ్రహం బందెల శ్రీనివాస్ గాడి కొయ్య. మరియదాసు వీరిని అభినందించారు

# ఆశ్రమ విద్యార్థిని మృతి

**జి.మాడుగుల, జూలై 1 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బంధ వీధి బాలిక ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువు తున్న విద్యార్థిని మర్రి లక్ష్మి మంగళవారం మృతి చెందారు. పాఠశాలలో ఇంటర్వెల్ ఇచిన సమయంలో బాత్ రూమ్ కు వెళ్లిన లక్ష్మి, బాత్ రూమ్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉంది. ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు తేలపడంతో విద్యార్థి వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించారు. అప్పటికే విద్యార్థి పరిస్థితి ఆందోళన గా ఉండటంతో హుటాహుటీన ప్రైవేట్ వాహనంలో పాడేరు జిలా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేర్చే లోపు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు చెప్పడంతో మృత దేహాన్ని పోస్ట్ మార్టం కోసం మార్చురి కు తరలించారు. విద్యార్థిని మృతి విషయం తెలుసుకొని జి.మాడుగుల ఏ టి డబ్ల్యూ ఓ నాగ శిరీష జిలా ఆసుపత్రికి వెళ్ళి సిబ్బంది తో ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ రాజమండ్రి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహొత్సవం





**రాజమహేంద్రవరం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఇన్స్టలేషన్ ఈరోజు జరిగినది. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ అయినటువంటి పి లక్ష్మీ శ్రీనివాస్ గారి చేతులమీదుగా నూతన ప్రెసిడెంట్ గా మైలవరపు లక్ష్మి తులసి, సెక్రటరీగా వనివిశెట్టి అనంత, ఐ ఎస్ ఓ గా జి మాధవి, ట్రెజరర్ గా అజ్జరపు శారద, ఎడిటర్ గా ముదునూరు వాణిశ్రీ గార్లు ప్రమాణ స్వీకారం చేశారు. డిస్ట్రిక్ట్ ట్రెజరర్ బోడా సౌందర్య మెంబర్స్ ని ఆహ్వానించడం జరిగినది. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ అనుసూరి పద్మలత గారిని క్లబ్ తరపున సన్మానం చేయడం జరిగినది. చార్టెడ్ అకౌంటెన్స్ డే సందర్భంగా తంగెళ్ళ అమూల్య గారిని క్లబ్ తరపున సన్మానించడం జరిగినది. ప్రమాణ స్వీకారం సందర్భంగా రెండు కుట్టు మిషన్లను అజ్జరపు శారద గారు డొనేషన్ ఇవ్వడం జరిగినది మరియు ఎడ్యుకేషన్ ట్యాబ్ ని బోడా అనుపమ శ్రీ గారు పూర్ స్టూడెంట్ కి డొనేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్లు అయినటువంటి ఎం భవాని లక్ష్మి, గంటి సర్వలక్ష్మి, బోడా అనుపమ శ్రీ,కె స్వర్ణలత, ఎం విశాలి వారి విషెస్ ని న్యూ టీం కి తెలియచేసారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మండలంలో ముగిసిన సంస్థగత ఎన్నికలు



**జి.మాడుగుల, జూలై 1 (అఖండ భూమి న్యూస్):** మండలంలో తెలుగు దేశం పార్టీ పంచాయితీ సంస్థాగత ఎన్నికలను పార్టీ పరిశీలికులు %హా:హా%. రహ్మాన్ పర్యవేక్షణ లో భీరం, నుర్మతి, బొయితలి,కిల్లంకోట,జి.మాడుగుల పంచాయతీలలో మంగళవారం ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ లను నియమించి పార్టీకి,ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్.అప్పలరాజు టిడిపి నాయకులు ఎస్.చిట్టిబాబు,వి.కొండలరావు, కె.కళ్యాణం పార్టీ ప్రధాన కార్యదర్శి, కె.పిన్నయ్య, ఎం.రామరాజు, జి. శాంతికుమారి, కె.భీంబాబు,ఎల్.బాలయ్యదొర, ఎం.నారాయణరాజు, ఆర్.కొండబాబు,గిరి,శేఖర్,వెంకటరమణ, కొండలరావు,కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

# పెద్ద పిఆర్ సి ఎంద్రపల్లి గ్రామాలో పొలం పిలుస్తుంది

**పుల్లల చెరువు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని పెద్ద పి ఆర్ సిమరియు ఎంద్రపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కె. మంత్రు కోటేశ్వర నాయక్ గారు మాట్లాడుతూ పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు అలాగే ఖరీఫ్ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని మరియు కౌలు రైతు రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి సి సిఆర్స్ కార్డులు తీసుకోవలసినదిగా తెలియజేశారు సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు ఇతర పథకములకు అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది కనుక కౌలు తీసుకున్న రైతు సోదరులందరూ సిసిఆర్స్ కార్డులను తీసుకోవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ర్ యస్ కె సిబ్బంది అనిత క్రిష్ణ, రాంబాబు మరియు రైతులు పాల్గొనారు .

# ఏ టి డబ్ల్యూ ఓ నాగ శిరీష

**జి.మాడుగుల, జూలై 1 (అఖండ భూమి న్యూస్):** మండల ఏ టి డబ్ల్యూ ఓ గా నాగ శిరీష బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏ టి డబ్ల్యూ ఓ గా పదవి విరమణ చేసిన తిరుపల్ స్థానం లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అన్ని ఆశ్రమాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవహరిస్తామని, గతం లో పలు చోట్లా హాస్టల్ వార్డెన్ పనిచేసిన అనుభవం ఉందన్నారు.

# ఈ నెల 3న జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## మండల పార్టీ అధ్యక్షుడు ఎం. జగ్గు బాబు.



**వేపాడ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 3న అనగా గురువారం జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశం విజయనగరం పూల్ బాగ్ కాలనీ జగన్నాథ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 10 గంటలకు ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపు మేరకు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అధ్యక్షతన జరగబోయే జిల్లా విస్తృతి స్థాయి సమావేశమంకు గౌవరవనీయులు శాసన మండల ప్రతి పక్ష నేత బొత్స సత్యనారాయణ అలాగే జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబులు హాజరవుతారన్నారు.కావున వేపాడ మండలలో గల ఎంపీపీ,జడ్పీటీసీ మాజీ చైర్మన్ లు ,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు, వివిధ హొదా లో ఉన్న సీనియర్ నేతలు అలాగే ఈ మధ్యకాలంలో రాష్ట్ర, నియోజకవర్గ, మండల స్థాయిలో పార్టీ పదవులలో నియమింపబడిన నేతలు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## శరవేగంగా నాతవరం మండలంలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో జూలై 1 మంగళవారం గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది వృద్ధులు వికలాంగులు ప్రస్తుత ప్రభుత్వం సకాలంలో ఇంటికి వద్దకే పింఛన్లు అందజేయడం మాకు ఎంతో ఆనందదాయకం ఉందని అన్నారు మధ్యాహ్నానికి శత శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తెలిపారు

అఖండ భూమి
బుధవారం 02-07-2025

## ఈనెల 4న చింతపల్లిలో సిపిఐ పార్టీ సమితి సమావేశం



జిల్లా సిపిఐ కార్యదర్శి" పొట్టిక సత్యనారాయణ"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 4న అల్లూరి జిల్లా చింతపల్లిలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడ దాసరి భవన్లో జరిగిన సమావేశంలో మండల జిల్లా మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి తప్పనిసరిగా జిల్లా కమ్యూనిస్టు పార్టీ సమితి సభ్యులు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సత్యనారాయణ ఈ సందర్భంగా కోరారు

## జనం మెచ్చిన నాయకుడు స్వర్గీయ లోకుల గాంధీ

ఘనంగా 50వ జన్మదిన వేడుకలు, వృద్ధులకు చీరల పంపిణీ





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జనం కోసం పరితపించిన జనం మెచ్చిన నాయకుడు స్వర్గీయ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ అని గొలుగొండ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చందక గౌరీ నాయుడు కొనియాడారు. మంగళవారం రత్నంపేట గ్రామంలో గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరిమెల రాజు అధ్యక్షతన లోకుల గాంధీ 50వ పుట్టినరోజు వేడుకలు రత్నంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం చందక గౌరీ నాయుడు మాట్లాడుతూ మన్య ప్రజల అభివృద్ధి కోసం విదేశాల్లో వచ్చే లక్షల జీతాన్ని తృణపాయంగా విడిచిపెట్టి నీతి నిజాయితీగా నిస్వార్ధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినటువంటి మహానుభావుడు లోకుల గాంధీ అని అన్నారు. ది లోకుల గాంధీ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మెడికల్ క్యాంపులో మన్యం కోసం ముందడుగు నినాదంతో ఏజెన్సీ ప్రాంతంలో 72 రోజులు 1053 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే వారిని గుర్తు చేశారు. ముందుగా గిరిజన మోక జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమిల రాజు నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ సహకారంతో 25 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు రీమల చంద్రరావు సామాజిక సేవకుడు మర్రి అర్జున్ రెడ్డి నాగేష్ శివ రత్నంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న సాగి తులసికి 2,03,803 ముఖ్యమంత్రి సహాయం చెక్కు అందజేసిన జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 1 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన సాగి తులసికి సిఎం సహాయనిధి చెక్కు2,03,803 అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. ప్రభుత్వం ఒక సంవత్సరం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారు అని నవీన్ అన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, గండేపల్లి మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి యర్రం శెట్టి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన మేడికొండ లక్ష్మణ్



**పుల్లల చెరువు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువుమండల కేంద్రమైన కమ్మవారిపల్లె బజార్ లో రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలమేరకు పుల్లల చెరువు మండల యూనిట్ అధ్యక్షులు మేడికొండ లక్ష్మణ్ ఇంటింటి కి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు మండల యూనిట్ అధ్యక్షులు మేడికొండ లక్ష్మణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను మంగళవారం ఉదయం 6 గంటల నుండే పంపిణి చేస్తున్నామన్నారు.. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు నాలుగువేలు, వికలాంగులకు ఆరువేలు అందించామన్నారు. అలాగే ప్రజలకు సంక్షేమ పాలలు సకలంలో అందించడంలో భాగంగా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. మరోపక్క సంక్షేమం అందించడంలోనూ కూటమి ప్రభుత్వం సిబ్బందితో పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారి కోటేశ్వరరావు పాల్గొన్నారు...

## పాష మైలారం మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి...




**ఆలేరు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశం మైలారం లోని శివాజీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులొక్కరికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మారోపించారు. కార్మిక శాఖ అధికారుల ఆలసత్వం మూలంగానే జరిగిన ప్రమాదంగా అభివర్ణించారు. ప్రమాద ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో కార్మికుల మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కామారెడ్డి ,దోమకొండ , బిబిపేట్ మండలాల్లో పలు ప్రారంభోత్సవాలు చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ, కామారెడ్డి, బిబిపేట్ మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆయన సొంత నిధులతో మంగళవారం పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. బివిపేట్ మండలంలోని బీబీపేట్, మాందాపూర్, దోమకొండ మండలంలోని సంగమేశ్వర్, దోమకొండ, కామారెడ్డి మండలంలోని రాఘవపూర్, క్యాసంపల్లి, ఉగ్రవాయి, శబ్దీపూర్, చిన్న మల్లారెడ్డి గ్రామాలలో పలుకుల సంఘాల రేకుల షెడ్లు, సంఘ భవనాలు, గ్రానైట్, సిమెంట్ ఇటుక, ఆలయాల నిర్మాణాలు ఇతర సంఘాల పనుల ప్రారంభోత్సవాలు చేశారు. కుల సంఘాలు పరిశ్రమగా ఉంటేనే పల్లెలు, పట్టణాలు బలోపితం అవుతాయని అన్నారు. దేవాలయాలతో రాబోయే తరానికి ఆధ్యాత్మికత, దేవుడి ఆశీస్సులు కలిగి జనజీవనం సుఖసంతోషాలతో గడపాలని ఉద్దేశంతోనే చిన్నపాటి పనులను నిర్వహించి వారికి సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, ఆయా గ్రామాలకుల సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ లోకుల గాంధీ జయంతి వేడుకలు

కుటుంబసభ్యులు బిజెపి నేతల ఆధ్వర్యంలో ఘన నివాళి







**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 1 (అఖండ భూమి న్యూస్):** యువనేత, విద్యావేత్త స్వర్గీయ లోకుల గాంధీ జయంతి వేడుకలను మండలంలో లోకుల గాంధీ కుటుంబ సభ్యులు బిజెపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ 50వ జయంతిని పురస్కరించుకుని స్వగ్రామం శరభన్నపాలెంలోని లోకుల గాంధీ స్ఫూర్తి వనంలో బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షురాలు లోకుల అచ్యుతవాణి, గాంధీ సోదరుడు చంద్ర కిరణ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్ఫూర్తి వనంలో మొక్కలు నాటారు. నడింపాలెం లోని గాంధీ విగ్రహానికి బిజెపి అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యాయులు చంద్ర కిరణ్ తదితరుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే రత్నంపేట గ్రామంలో గిరిజన మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకతో పాటు శిష్యుడైన అరిమెల రాజు పుట్టినరోజు వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. కొయ్యూరులో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు పార్టీ సీనియర్ నేతలు శరభయ్య, గాలి దేవుడు ఆధ్వర్యంలో చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. రత్నంపేట గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కుసిరెడ్డి శివప్రసాద్ 25 మంది వృద్ధులకు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుండే మొట్టమొదట ఐఐటీ పట్టా పొంది ఇతర దేశాల్లో లక్ష రూపాయల జీతం వచ్చే ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి గాంధీ అని కొనియాడారు. ఆయన స్థాపించిన ది తోడు లోకుల గాంధీ ట్రస్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. మన్యం కోసం ముందడుగు నినాదంతో ఏజెన్సీ ప్రాంతంలో 1053 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తెలుసుకున్న ప్రజా సమస్యలను అప్పటి జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో బిజెపి బలోపేతానికి ఆయన చేసిన కృషి ఫలితమే పార్టీలో ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ అనతి కాలంలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతలను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, బిజెపి అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు చందర్రావు, సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి, బిజెపి గొలుగొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌరీనాయుడు, రామదాసు, నగేష్ శివ ప్రశాంత్ సత్తిబాబు తదితరులతో పాటు గాంధీ కుటుంబ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు బిజెపి కార్యకర్తలు గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

# సింగరంపాలెం గ్రామంలో పెన్షన్స్ పంపిణి చేసిన మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు







పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమం,అభివృద్ధి రెండింటిలోనూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు వ్యాఖ్యానించారు. గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో మంగళవారం ఉదయాన్నే ఆయన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి సామాజిక పెన్షన్ లు అందించారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందించడంలో భాగంగా ప్రతీ నెలా ఒకటో తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఒక పక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ..మరొక పక్క సంక్షేమం అందించడంలోనూ కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయల పెన్షన్ ఒక్కసారిగా 4000 చేసి అందించడమే కాకుండా దివ్యాంగులకు 6000, కిడ్నీ, గుండెఅనారోగ్య బాధితులకు 10,000 మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 15,000 అందిస్తూ వారి జీవించడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ప్రభుత్వం ఏడాది సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఇప్పటికే ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అందించడం జరిగిందని తొందరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫ్యూర్ టు రిచ్ పీ ఫోర్ పథకాన్ని కూడా అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు, బోళ్ల సతీష్, అక్కిన నాగేశ్వరరావు, కుక్కల రమేష్, కుక్కల సురేష్, బుజ్జి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం కు సన్మానం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.ఆర్.కె జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కె విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి, కామారెడ్డి రక్తదాతల దాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలో డాక్టర్లు కు మాత్రమే భగవంతుని తరువాత భగవంతుని స్థానాన్ని ఇవ్వడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.కరోనా వ్యాధి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రయత్నించి కొందరు డాక్టర్లు కరోనా వ్యాధికి బలి కావడం జరిగిందని వారి సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని దానిని సాధించడం కోసం సరియైన ప్రణాళిక,దృఢ సంకల్పం, కష్టపడే స్వభావం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా అధిరోహించవచ్చునని సూచించారు.డాక్టర్ వృత్తిలోకి రావాలనుకునే విద్యార్థులు ఇప్పటినుండి సహనం,ఓపిక కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,డీన్ నవీన్ కుమార్,అధ్యాపకులు ప్రసన్న, శ్రీవాణి,సంజ్యోతి,శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సార్వత్రిక సమ్మెకు సై అంటున్న ఆశా వర్కర్లు

సిఐటియు పట్టణ కన్వీనర్ రామారావు...



**వైరా జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆశ వర్కర్లు సైతం సై అంటున్నారని సి ఐ టి యు పట్టణ కన్వీనర్ అనుములు రామారావు అన్నారు. మంగళవారం నాడు ఖమ్మం జిల్లా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీ హర్షకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ద కాలంగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆశ వర్కర్లకు పనిని బట్టి వేతనం కాకుండా నిర్దిష్ట వేతనం 18 వేల రూపాయల నిర్వహించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ సి లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆశ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్తో జులై 9న తలపెట్టిన జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక, హైమావతి, మమత, సుజాత, హిమాంబి, రేణుక, మహేశ్వరి, ఆది కుమారి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు...

## నిజామాబాద్ జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర కమిటీ











**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** టీఈఎంఏ జిల్లా కమిటీ ఎంపిక నిజామాబాద్ జిల్లా టీయుడబ్ల్యూజె - ఐజెయు అనుబంధ సంఘం తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (టీఈఏంఏ) పూర్తి స్థాయి నిజామాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. టీఈఎంఏ జిల్లా అధ్యక్షులుగా ఎస్.రాజేశ్వర్ఏ రాజేష్, ఉపాధ్యక్షులుగా (సాయిరామ్ పులి) (బాల్కొండ), అఖిల్ అహమ్మద్, దక్కన్ న్యూస్ (నిజామాబాద్) ధశరత్. ఆర్గనైజింగ్ సెక్రటరీగా నవీన్ (అమ్మ న్యూస్). ప్రధాన కార్యదర్శి గా ఎస్.ధనుంజయ్ (సివిఆర్), సహాయ కార్యదర్శిలుగా అరుణ్ (నిజామాబాద్ రూరల్), చిరంజీవి (ఆర్మూర్), సురేశ్ మహా (బోధన్), కోశాధికారిగా పిఅనిల్ (ఏబీఎన్). జిల్లా కార్యవర్గ సభ్యులుగా జేజే శ్యామ్ భీమగల్,శేఖర్ బాల్కొండ, అశోక్ బిగ్ టీవీ, శ్రీనివాస్ ఆర్మూర్, జగన్ బోధన్, వెంకటేష్ నందిపేట్, ప్రమోద్ లోకల్ టీవీ లను ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని టీయుడబ్ల్యూజె - ఐజెయు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ తెలిపారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై కమిటీ స్పందించి కార్యాచరణ నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు కోరారు.????

## వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యురాల్ని సన్మానించిన పలువురు



**ఆలేరు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి) హాస్పటల్ సూపరిండెంట్, మెడికల్ అధికారి డాక్టర్ స్వప్న రాథోడును రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు మరో భగవంతునిగా ఆపద సమయంలో వైద్య సేవలు అందించి అనేక మందిని రక్షిస్తుంటారని చెప్పారు. అలాంటి వైద్యుల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకొని వైద్యులకు గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ నాయకులు మిట్టపల్లి విజయ్ కుమార్, ఒగ్గ క్రిస్టఫర్, మహమ్మద్ గౌస్, సత్యనారాయణ, వైద్యులు డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, లింగమూర్తి, ఆరోగ్య మిత్ర మోగులగాని కాటమయ్య, ఊర్మిళ, సమీనా, గణేష్, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

బుధవారం 02-07-2025

## వేల్పూర్ మండల కేంద్రంలో జూలై 3 నుండి
# పంచమ అఖండ హరినామ సప్తాఃస్మరణ

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వేల్పూర్ రెవెన్యూ శివారులో గల శ్రీ గోవింద సాయి దివ్య యోగాశ్రమము, శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని శ్రీ గోవిందగిరి కళ్యాణ మండపంలో పంచమ వార్షికోత్సవ అఖండ హరినామ సప్తః స్మరణ తేది:03-07-2025 గురువారం నుండి తేది:10-07-2025 గురువారం వరకు 7 రోజులు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కార్యక్రమ సమన్వయకర్తలు కంకణాల రాజేశ్వర్, మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి భక్తులందరూ తరలి రావాలని కోరుకుంటున్నాం కొండ అశోక్ గౌడ్ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... జూలై 3 గురువారం ఉదయం బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ రాఘవేంద్ర స్వామి అమృత హస్తాలతో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమానికి శ్రీకారం చుడతారని అన్నారు. అనంతరం సింహాసనాధీశులై సరస్వతి వీణను ధరించి, సామూహిక ఆధ్యాత్మిక భజనలు చేస్తారని అన్నారు. సప్త కొనసాగే వారం రోజులపాటు ప్రతిరోజు "గురుపాదుక పూజోత్సవం" నిర్వహిస్తారని అన్నారు. భక్తులను ఉద్దేశించి రాఘవేంద్ర స్వామి వారి ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందని అన్నారు. 2021లో అఖండ







హరినామ సప్తహ స్మరణ ఆరంభించి నాలుగు వసంతాలు దిగ్విజయంగా పూర్తయ్యాయని అన్నారు. రోజువారి సాయి సేవకులు సాయి సేవలో తరిస్తారని అన్నారు. ప్రసాద వితరణ ఉంటుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఆసక్తిగల భక్తజనులు, భజన కళాకారులు, సమస్త భక్తులు పంచమ అఖండ హరినామ సప్త: స్మరణ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని ఆశ్రమాలయ వ్యవస్థాపకులు, కుండలిని జ్ఞానయోగి, అవధూత బ్రహ్మ, స్పర్శజ్ఞాని శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి, శ్రీ పాండురంగ విఠలుని కృపకు పాత్రులు కాగలరని కంకణాల రాజేశ్వర్ కోరారు.

## నవగ్రహ ప్రదక్షిణ చేశాక కాళ్లు కడుక్కోవాలా?.. ఈ పొరపాట్లు చేయకండి



**రంగారెడ్డి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నవగ్రహాల ప్రదక్షిణలు చేసిన తర్వాత కాళ్లు కడుక్కోవాల్సిన అవసరం లేదు. వాస్తవానికి, మంత్ర శాస్త్రం ప్రకారం నవగ్రహాలకు ప్రదక్షిణ చేశాక కాళ్లు కడుక్కోవాలనే నియమం లేదు.ఇలా కాళ్లు కడుక్కోవడం వల్ల నవగ్రహాల అనుగ్రహం కూడా తగ్గిపోయే అవకాశం ఉంటుందని కొందరు ఆధ్యాత్మిక పండితులు చెబుతుంటారు. సాధారణంగా, ఆలయంలోకి ప్రవేశించే ముందు శుచిగా ఉండాలి కాబట్టి కాళ్లు కడుక్కుంటారు. కానీ దేవతా దర్శనం లేదా ప్రదక్షిణలు చేశాక కాళు కడుక్కోవడం అనేది సరైన పద్ధతి కాదు. ఇది ఆరాధన చేసిన పుణ్య ఫలాన్ని దూరం చేస్తుందని భావిస్తారు. ఆలయానికి వెళ్లే ముందు స్నానం చేసి, పరిశుభ్రమైన దుస్తులు ధరించాలి.నవగ్రహాలను నేరుగా తాకకూడదు. నవగ్రహ ప్రదక్షిణలు చేసేటప్పుడు 'ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః' వంటి మంత్రాలను స్మరించడం మంచిది. ప్రదక్షిణలు పూర్తయ్యాక నవగ్రహాలకు వీపు చూపకుండా వెనుకకు రావాలి. నవగ్రహ పూజ లేదా అభిషేకం తర్వాత పురోహితులు సూచిస్తే తప్ప, సాధారణంగా కాళ్లు కడుక్కోవాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా శని గ్రహానికి తైలాభిషేకం చేసినప్పుడు కొందరు కాళ్లు కడుక్కోమని చెప్పడం ఆచారం.కాబట్టి, నవగ్రహ ప్రదక్షిణలు చేశాక కాళ్లు కడుక్కోకూడదనేది చాలామంది పండితులు, శాస్త్రవేత్తల అభిప్రాయం.

ప్రదక్షిణ విధానం:

సంఖ్య: సాధారణంగా 9 లేదా 11 ప్రదక్షిణలు చేయాలి. వీలుకాకపోతే కనీసం 3 ప్రదక్షిణలు చేయవచ్చు.

ప్రారంభం: నవగ్రహ మంటపంలోకి ప్రవేశించేటప్పుడు సూర్యుడిని చూస్తూ లోపలికి రావాలి. ప్రదక్షిణలు సాధారణంగా ఎడమ వైపు నుంచి (చంద్రుని వైపు నుంచి) మొదలుపెట్టి కుడి వైపునకు చేయాలి.

నమస్కారం: ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు ప్రతి గ్రహానికి అనుగుణంగా మంత్రాలను (ఉదాహరణకు: "ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః" వంటివి) స్మరించాలి.

తాకకూడదు: నవగ్రహ విగ్రహాలను నేరుగా తాకకూడదు. వీలైనంత వరకు తాకకుండా ప్రదక్షిణలు చేయాలి. ప్రదక్షిణలు పూర్తయిన తర్వాత నవగ్రహాలకు వీపు చూపకుండా వెనుకకు రావాలి.

**మొత్తం ప్రదక్షిణలు: 9**

ప్రదక్షిణలు పూర్తి చేసిన తర్వాత, ప్రత్యేకంగా రాహువు, కేతువుల కోసం మరో రెండు ప్రదక్షిణలు (అంటే మొత్తం 11) చేస్తే మంచిదంటారు.

**ఆలయ నియమాలు:**

శివాలయాల్లో: నవగ్రహాలు ఎక్కువగా శివాలయాలలో ఉంటాయి. ఆలయంలోకి ప్రవేశించినప్పుడు ముందుగా నవగ్రహాలను దర్శించాలి. ఆ తర్వాత గర్భాలయంలో ఉన్న మూలవిరాట్ (ప్రధాన దేవత) దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవాలి. కొన్ని సంప్రదాయాల ప్రకారం, నవగ్రహ ప్రదక్షిణ చేసిన తర్వాతే మిగిలిన దేవాలయాల ప్రదక్షిణలు చేయాలి.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### జాతీయ వైద్యుల దినోత్సవం

**రంగారెడ్డి జూలై 1 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.సీ. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బి. జె. రావు,డాక్టర్ రవి ఆంద్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బి.సీ. రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నినాదం 'ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి, ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం జరిగిందన్నారు, డాక్టర్ బి.సీ. రాయ్ లండన్ లో రెండున్నర సంవత్సరాలలోనే మార్సీపీ, ఎఫ్ ఆర్ సీ ఎస్ పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన వైద్యుడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాడు. ఆయన మెడికల్ కళాశాల ఆచార్యునిగా, శాసనసభ్యునిగా, కలకత్తా నగర మేయరుగా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా14 సంవత్సరములు పనిచేస్తూ కూడా వైద్యసేవలు అందించారు. వారి పదవీకాలంలో దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, హాబ్రా నగరాలకు ఆయనే పునాది వేశాడు. ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లకు అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే మెడికల్ జర్నల్స్ కు సంపాదకునిగా కూడా పనిచేశారు. కలకత్తా నగరంలో మరియు వెస్ట్ బెంగాల్ లోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు, వైద్య కళాశాలల ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించారు. ముఖ్యంగా కలకత్తా నగరంలో పిల్లలకు, మహిళలకు, క్యాన్సర్ పేషంట్లకు ప్రత్యేక హాస్పిటళ్ళను ఏర్పాటు చేయించారు. నర్సింగ్ శిక్షణ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేయించారు. ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్నబి పురస్కారాన్ని అందచేయడంతో పాటు వారి పేరు మీద జాతీయస్థాయిలో అనేక రంగాలలో లబ్ధప్రతిష్టులైన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతూ ఉందని తెలిపారు. వైద్యులను మన దేశంలో బివైద్యో నారాయణో హరిః అని అంటామని తెలిపారు. ద్వారా వైద్యశాస్త్రంలో అనేక పరిశోధనలు జరిపి సమాజంలో ఉత్పన్నమవుతున్న వ్యాధులకు చికిత్సలను కనుగొనడం జరిగింది. ఇంకా మరిన్ని పరిశోధనలు జరుగవలసిన అవసరం కూడా ఉందని.వైద్య సంబంధిత ఖర్చులు బీద, మధ్యతరగతి వారు భరించలేని స్థితిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం మనదేశంలో డాక్టరు, పేషంటుల నిష్పత్తి 1:834 గా ఉంది. జనరల్ ఫిజీషియన్ల కొరత అధికంగా ఉంది. జనరల్ ఫిజీషియన్ అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి మరియు పేషంటు యొక్క స్థితిగతులు, ఆరోగ్య సంబంధ విషయాలు అతడికి ఎక్కువగా అవగాహన ఉంటుంది. వారు అందుబాటులో లేకపోవడంతో సాధారణ వ్యాధులకు కూడా స్పెషలిస్టులను సంప్రదించవలసి వస్తుంది. ఫలితంగా ఎక్కువ సమయం వేచి ఉండటం, దాంతో వైద్య ఖర్చులు పెరగడంతో పాటు నివారించగల వ్యాధులు కూడా ప్రాణాంతక పరిస్థితులుగా మారడం జరుగుతుంది. ఒకప్పుడు జనరల్ ఫిజీషియన్ పేషంటు యొక్క రక్షణలో మొదటి వరుసలో ఉండేవాడు. ప్రస్తుత కాలంలో కనుమరుగవుతున్నాడు. ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒక వ్యాపార రంగంగా మారింది. కావున






ప్రభుత్వం జనరల్ ఫిజీషియన్ల సంఖ్యను పెంచే ఏర్పాటు చేయాలి. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు మరిన్ని పరిశోధనలు చేసి వైద్య ఖర్చులు తగ్గించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బి. సీ. రాయ్ పురస్కారాలు శాలువ, జ్ఞాపిక, పగిడి అందజేయడం జరిగిందని. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సీ.ఎచ్ వెంకటేశ్వరరావు, జి.వి రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు,ఎల్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం...

### తక్షణ సాయంగా లక్ష రూపాయలు ప్రకటన...

**రంగారెడ్డి జూలై 1 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** హిందూ మతంలో తొలి ఏకాదశి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. విశ్వ సృష్టికర్త అయిన శ్రీ మహా విష్ణువు క్షీరసాగరం లో నాలుగు నెలలు యోగ నిద్రలోకి వెళ్ళే పవిత్ర దినం, పంచాంగం ప్రకారం ఈ ఏడాది తొలి ఏకాదశి జూలై 6, 2025, ఆదివారం వచ్చింది. చాతుర్మాసం ప్రారంభం అయిన ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు వివాహం, గృహప్రవేశం సహా ఏ ఇతర శుభ కార్యాలు నిర్వహించరు. ఈ పవిత్ర సందర్భంగా పొరపాటున కూడా చేయకూడని కొన్ని పనులు ఉన్నాయి. తెలిసి తెలియక చేసే పనుల వలన పాపానికి గురవుతాడు. జీవితంలో ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. కనుక ఈ రోజు తొలి ఏకాదశి రోజున చేయకూడని పనులు ఏమిటో తెలుసుకుందాం. తొలి ఏకాదశి నాడు పొరపాటున కూడా ఈ పనులు చేయకండి,తొలి ఏకాదశి రోజున అన్నం తినడం పూర్తిగా నిషిద్ధం. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున అన్నం తినడం వల్ల తదుపరి జన్మలో ఒక క్రిమిగా జన్మిస్తారు. అలాగే వెల్లుల్లి, ఉల్లిపాయ, మాంసం, మద్యం వంటి తామస ఆహారాన్ని తినకూడదు. ఈ ఉపవాసం విష్ణువుకు అంకితం చేయబడింది. కనుక సాత్విక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. తులసి దళాలను కోయవద్దు ఏకాదశి నాడు తులసి ఆకులు కోయడం అశుభకార్యంగా భావిస్తారు. తులసి విష్ణువుకు చాలా ప్రియమైనది. అందుకనే తులసిని విష్ణు ప్రియ అని కూడా పిలుస్తారు. ఈ రోజున తులసి మొక్కను తాకడం లేదా దాని దళాలను కోయవద్దు. విష్ణు పూజకు తులసి దళాలను అవసరమైతే.. వాటిని ఒక రోజు ముందుగానే కోయాలి.జుట్టు, గోర్లు కత్తిరించడం, షేవింగ్ చేయడం తొలి ఏకాదశి రోజున జుట్టు కత్తిరించుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, గడ్డం చేసుకోవడం నిషిద్ధం. తొలి ఏకాదశి రోజున ఇలా చేయడం వల్ల ఇంట్లో పేదరికం



నెలకొంటుంది. అశుభ ఫలితాలు వస్తాయి. గొడవ పడడం, దుర్భాషను ఉపయోగించడం ఈ పవిత్ర రోజున పొరపాటున కూడా ఇతరులతో కొట్లాకు వెళ్ళవద్దు. వివాదాలకు దూరంగా ఉండండి. దుర్భాషని ఉపయోగించవద్దు. మనస్సు, మాట, చర్యలో స్వచ్ఛతను కాపాడుకోవడం ముఖ్యం. ఈ రోజు శాంతం, మనసుని ప్రశాంతంగా ఉంచుకోండి. కోపాన్ని నియంత్రించుకోండి. పగలు నిద్రపోవద్దు ఏకాదశి నాడు పగలు నిద్రపోవడం నిషిద్ధమని భావిస్తారు. ఈ రోజున విష్ణువును పూజించడంతో పాటు భజనలు, కీర్తనలు పాడటంలో సమయం గడపాలి. వీలైతే రాత్రి నిద్రపోకుండా జాగరణ చేస్తూ దేవుడిని స్మరించుకోండి. ఇతరులను అవమానించవద్దు, లేదా చెడుగా భావించవద్దు తొలి ఏకాదశి రోజున పొరపాటున కూడా ఇతరులను అవమానించడం లేదా వారి గురించి చెడుగా ఆలోచించవద్దు. మనస్సులో ఇతరుల పట్ల ద్వేషం లేదా ప్రతికూల ఆలోచనలు చేయవద్దు. దానధర్మాలు చేయండి. అందరి పట్ల దయతో ఉండండి.దానం ఇస్తే నిరాకరించవద్దు ఈ రోజున చేసే దానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఎవరైనా మీకు దానం ఇస్తుంటే.. దానిని సంతోషంగా స్వీకరించండి. దానం స్వీకరించడానికి నిరాకరించడం వల్ల పాపం కలుగుతుంది. అదే సమయంలో మీ సామర్థ్యం మేరకు దానం చేయండి. ఇతరులను కూడా దానం చేయడానికి ప్రేరేపించండి. తొలి ఏకాదశి నాడు ఏమి చేయాలంటే తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించండి. తరువాత విష్ణువు విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయనను పూజించండి. విష్ణు సహస్రనామ పారాయణం చేసి "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే మంత్రాన్ని జపించండి. పండ్లు, పువ్వులు, స్వీట్లు, పంచామృతాన్ని అందించండి. బ్రాహ్మణులకు, పేదలకు దానం చేయండి. ఏకాదశి ఉపవాసం ఉండి సాత్విక ఆహారం తీసుకోండి. ఏకాదశి రోజున సానుకూల ఆలోచనలను మనస్సులో ఉంచుకుని ఆధ్యాత్మిక పనిలో నిమగ్నమై ఉండండి.తొలి ఏకాదశి ప్రాముఖ్యత తొలి ఏకాదశి ని 'దేవశయన ఏకాదశి', 'పద్మ ఏకాదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున, విష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడు. కార్తీక మాసంలోని శుక్ల ఏకాదశి (ప్రబోధిని ఏకాదశి) వరకు యోగ నిద్రలో ఉంటాడు. ఈ కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయం ఆధ్యాత్మిక సాధన, నిగ్రహం సమయం. ఈ కాలంలో వివాహం, గృహప్రవేశం వంటి శుభ కార్యాలు నిషిద్ధంగా భావిస్తారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**నర్మెట జులై 1. (అఖండ భూమి న్యూస్):** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గొప్ప వరంగా మారిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం నాడు జనగామ జిల్లా నర్మెట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం గొప్ప వరంగా మారి అనేకమందికి పునర్జీవం అందించిందని తెలిపారు. పేదలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మంతెన మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి కన్నెబోయిన రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏసర్ల అంజయ్య, మాజీ సర్పంచ్ ఇరిగి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షులు కొన్నే ఆంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నునావత్ రాజ్ కుమార్, నియోజకవర్గ నాయకులు నునావత్ రామకృష్ణ, నర్మెట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, అంతపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్వ అశోక్, సూర్య బండ తండా అధ్యక్షులు భూక్య శంకర్, నాయకులు భూక్యా నవీన్, తిగుళ్ల భూపతిరెడ్డి, హర్యానాయక్, ఏదునూరి సత్తయ్య, పండుగ అంజయ్య, వెంకటనారాయణ, ఇరిగి యాదగిరి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు....

## వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** వన మహోత్సవంలో తాడ్వాయి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండలంలో సందర్శించినారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవాయిపల్లి ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర వహిస్తాయని వన మహోత్సవం కార్యక్రమం ద్వారా అందరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ, మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### పర్వతలేని ఉపాధ్యాయులను నియమించి, పాఠ్యాంశాలు బోధిస్తున్న విద్యాలయాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం....

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్ ఆరోపణ....

**ఆలేరు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో విత్తల విడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మంగళవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాలలో షూ, బెల్టు, పాఠ్యపుస్తకాల వ్యాపారం చేస్తూ, విద్య వ్యాపారాలు చేస్తున్న పాఠశాలలు, పాఠశాలల యాజమాన్యాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో తల్లిదండ్రులతో సంప్రదించకుండా, సమావేశం ఏర్పాటు చేయకుండా యాజమాన్యమే తమ సొంత నిర్ణయం తీసుకుని విత్తల విడిగా ఫీజులను వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారాలు మోపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో షూస్, బెల్టు, స్కూల్ యూనిఫామ్ దుస్తులను అమ్మతూ పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చుతూ, విద్యా వ్యాపారాలు చేస్తున్న వారిపై నిత్య హక్కు చట్టాన్ని ఉపయోగించి, చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి, నాయకులు గణేష్, సాయి తేజ, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు....




## ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించినారు. పర్యటనలో భాగంగా తాడ్వాయి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నాణ్యతను పాటిస్తూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని, రెవిన్యూ అధికారులతో సమన్వయము చేసుకుంటూ ఉచిత ఇసుక సరఫరా కు ఇబ్బంది కలుకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.



## వైద్యులను సన్మానించిన గంగాధరి....



**ఆలేరు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాల సూపరిడెంట్ స్వప్న రాథోడ్, ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగాధరి సుధీర్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి వైద్యులు చేస్తున్న సేవలు వెలకట్టలేని అని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతగానో శ్రమించే వైద్యులే ప్రత్యక్ష దైవాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న, సంతోష్, ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్, సీనియర్ పాత్రికేయులు దూడల సాగర్ గౌడ్, హాస్పటల్ సిబ్బంది గణేష్, ఊర్మిళ, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్, మైల నాగరాజు, కొన్నపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్, తదితరులు పాల్గొన్నారు....

## బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం





**ఆలేరు జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి చెందిన బజరంగ్ యూత్ సభ్యులు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యుల సేవలు అనేక ప్రాణాలను కాపాడడంలో కీలకంగా మారుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతి ముఖ్యమైన వైద్య రంగాల్లో రాణిస్తున్న వైద్యులను గుర్తించి ప్రతి ఏడాది సన్మానం చేయడం అనావాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అధ్యక్షులు సీస శివ, సభ్యులు కంసాని మహేష్, బరిగే వెంకటేష్, మొరిగాడి వంశీ, నవీన్, మనీష్, తదితరులు పాల్గొన్నారు....

## భవిషత్ లో ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు తనిఖీ చేయాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, టాక్ అండ్ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** భవిషత్ లో ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు తనిఖీ చేయాలి ఎస్సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ పాశామైలారం పరిధిలో ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమను నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ తో కలిసి ఎస్సి.ఆర్ పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ సందర్శించడం భవిషత్ లో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు తనిఖీ చేయాలని ఎస్సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ లు డిమాండ్ చేయడం జరిగింది అతి పెద్ద పారిశ్రామిక వాడలో కనీస సదుపాయాలు లేకపోవడం కంపెనీ యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరించడంతోనే ఇలాంటి ఘటనలు జరుతున్నాయని అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని భాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భాధితులకు కోఠి రూపాయల నష్టపరిహారం చెల్లించి క్షత్ర గాత్రులకు యాభైలక్షల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేష్ లింగం రవీందర్ లక్ష్మణ్ డప్పు అరవింద్ తదితరులు పాల్గొనడం జరిగింది

## కల్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారునికి అందించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామం లబ్ధిదారుడు నాయిని రాంచేందర్ గారి కూతురు ప్రమీల చెక్కును లబ్ధిదారుడీ తండ్రి కీ అందించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు బీంరావ్ నాయక్ పీసీసీ లీగల్ సెల్ నేత. విఠల్ రెడ్డి. బాబురావు. హన్మ%శీ%డ్లు.సంగారెడ్డి జిల్లా కేంద్రం లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ గారితో మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిలి ఈరోజు సంగారెడ్డి ఐబీ గెస్టౌస్ స్థానిక సంస్థాగత సమావేశంలో భాగంగా విచ్చేసిన జగదీశ్వర్ గౌడ్ టిపి సిసి జనరల్ సెక్రెటరీ గారితో మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గ కాంగ్రెస్ నాయకులు తదితరులు.

## బాల్కొండ లొ కస్తుర్బా పాఠశాల ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజక వర్గ కేంద్రంలోని కస్తుర్భా పాఠశాల ను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ హటావుటిన తనకి చేశారు వసతి గృహ%శీ% లోని వంట సరసకుల్ని భోజన వసతుల్ని విద్యార్థ్రులతో అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో పిల్లలకు జాగ్రత్తగా అన్ని విధాలుగా చూసుకునే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఇక్కడ పని చేసేటోళ్ల మీద ఉంటుందని చెప్పారు వర్షాకాలం ఉన్నది కాబట్టి గదులు శుభ్రంగా ఉంచాలని చెప్పారు ఎలాంటి నిర్లక్ష్యం జరిగినట్లయితే చర్యలు తప్పవని చెప్పడం జరిగింది . హాస్టల్లో విద్యార్థులకు జరాలు వచ్చినట్లు తెలిస్తే వెంటనే దౌఖానికి పంపాలని చెప్పారు మండలంలోని నాగపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను పరిశీలిన చేశారు జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ వెంట ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాజగౌడ్, బాల్కొండ తహసీల్ధర్ శ్రీధర్ ఉన్నారు.

## రాంజానే మరణానికి కారకులు ఎవరు..?

-పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు..?

-అప్పుల వారి బాధలకు ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం..?

-నా చావుకు ఐదుగురు కారణమని స్టేటస్ పెట్టినట్టు సమాచారం..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం రాంనగర్ కాలనీకి చెందిన దోండి ఖోబ్బానీ సంజయ్ (అలియాస్ రాంజానే) చిట్టీలు, ఫైనాన్స్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు. సంజయ్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం ఆటలకు అలవాటు పడి అప్పుల ఊబిలో మునిగిపోయాడు. డబ్బులు తీసుకున్న వారు తిరిగి డబ్బులు చెల్లించకపోవడంతో, అప్పుల వారి వేధింపులు పెరిగిపోవడంతో ఏమి చేయాలో తోచక గత ఐదు రోజుల క్రితమే తన చావుకు నలుగురు కారణమని స్టేటస్ పెట్టినట్లు సమాచారం..? సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి విందు లో పాల్గొని రాత్రి పది గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు. మంగళవారం ఉదయం శవమై కనిపించాడు. రాంజానే ది సహజ మరణమా, డబ్బులు తీసుకున్న వారు చెల్లించకపోవడమా, అప్పుల వారి వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నాడా అనే పూర్తి వివరాలు తెలియవలసి ఉంది..?

## జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు...

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** జూలై 1తేదీ వైద్య దినోత్సవ సందర్భంగా వైద్యులందరికీ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు, వైద్యో నారాయణ హరి అని అంటారని, వైద్యుడు దేవునితో సమానమని అన్నారు. వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషులు బ్రతికించి ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ దేవుడి తర్వాత చేతులెక్కి మొక్కవలసిన ఒకే ఒక వృత్తి వైద్యం దాన్ని నిర్వర్తించేవారే వైద్యుడన్నారు. దేవుడే వైద్యుడి రూపంలో పుట్టి ప్రజలను సకల రోగాల నుండి కాపాడుతున్నారని వైద్యులసేవ మరువలేనిదన్నారు.

# చనిపోయిన ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం : సీఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి జూలై 1 అఖండ భూమి న్యూస్, ప్రతినిధి:** పఠాన్ చెరు పాశమైలారం ఘటన మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి ఎలాంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి, తిరిగి పనిచేసుకోగలిగే వారికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు,చనిపోయిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గురుకులాలో సీట్ల గురించి మాట్లాడాలని అధికారులకు సూచించామని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం తరఫున వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు.మంగళవారం జులై 1 మంత్రులు, అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైర్, హైడ్రా, డిజాస్టర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలో ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అధికారిక సమాచారం ప్రకారం 36 మంది చనిపోయారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది ఉన్నారని, 58 మంది వివరాలు అధికారుల దృష్టిలోకి వచ్చాయని, మిగతా వారు శిథిలాల కింద ఉన్నారా లేక భయంతో టచ్ లోకి రాలేదా అనేది స్పష్టంగా తెలియదని అన్నారు, గాజాస్కూళ్లపై ఇజ్రాయెల్ క్షిపణి దాడి..95 మంది పాలస్తీనియన్ల మృతి సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు సీఎం. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యం, బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలన సిద్ధం చేస్తామని చెప్పారు. ఘటనలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని.. ప్రాథమిక సమాచారం తర్వాత ప్రమాదపై పూర్తి వివరాలు చెబుతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు.. ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం చెప్పారు.

## తరాలు మారిన... జిహెచ్ఎంసి సిబ్బంది మారలేరా...?




ఎన్నాళ్ళు ఈ దోపిడీలపర్వం...



**రంగారెడ్డి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** తరాలు మారి స్వాతంత్రం సిద్ధించినప్పటికీ ప్రజలు సంబరాలు జరుపుకొని పదేళ్ల గడుస్తున్న జిహెచ్ఎంసి సిబ్బంది దోపిడీల పర్వం మారడం లేదని ప్రజలు వాపోతున్నారు, సమయానికి జిహెచ్ఎంసి లో సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న లక్షల్లో జీతాలు తీసుకుంటూ విలాసమైన భవనాలలో జీవితం గడుపుతున్నా అధికారులకు మాత్రం ఆశ చావడం లేదు, నియోజకవర్గ పరిధిలోని కుంటలు, చెరువులు, ప్రభుత్వ భూములను కబ్జాలకు గురిచేసి సొమ్ము చేసుకుంటున్నా వైనం అందరికీ తెలిసిందే, ఇంత జరుగుతున్నా పాలకులలో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు, సమస్యల వలయంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ డివిజన్లు ఇబ్బందులకు గురవుతున్న కార్పొరేటర్లు, జి హెచ్ఎంసి సిబ్బంది వైఖరి మార్చుకోవడం లేదని విస్మయం వ్యక్తం చేస్తున్నారు, తెలంగాణ జిల్లాలలో అతిపెద్ద జిల్లాగా రంగారెడ్డి జిల్లా పేరు పొందిందని దానిలో అతిపెద్ద నియోజకవర్గం శేరిలింగంపల్లి మాత్రమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ఫ్లై ఓవర్ ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా ఆయన సభలో ప్రసంగించారు, కానీ అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడంతో అవినీతికి అడ్డాగా మారిపోయింది, రాష్ట్ర ముఖ్యమంత్రి సకాలంలో చర్యలు తీసుకుని సిబ్బందిని బదిలీ చేసి ప్రజల సమస్యలను ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ, లో సుమారు 25.00 లక్షలతో డెకరేటింగ్ లైట్స్











**సంగారెడ్డి జిల్లా జూలై 1 (అఖండ భూమి న్యూస్):** డా మన రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ భాగంగా ఈరోజు సుమారు 25.00 లక్షలతో డెకరేటింగ్ లైట్స్ కొరకు స్థానిక గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపన చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే వేసిన వాకింగ్ ట్రాక్ లలో నీరు నిలిచి ఉంది అని పర్యటనలో చూసిన వెంటనే సంబంధిత వర్క్ ఇన్స్పెక్టర్ కి నీరు వెళ్లేవిధంగా చూడాలి అని కార్పొరేటర్ గ తెలిపారు.వారితో మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఏలేష్,ఎల్వర్తి మల్లేష్,సిఎం మల్లేష్,బైకన్ నవీన్ యాదవ్,రవి,హన్మంతు,రమేష్,మల్లేష్,మల్లికార్జున్,సత్యం,ఖాజా,శ్రీకాంత్ తదితరులు.

## గ్రామపంచాయతీ జరా సంఘం, మేదపల్లి,ఈదులపల్లి సందర్శించి, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన, హరితహారం కింద మొక్కలు నాటడం







**సంగారెడ్డి జూలై 1 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ జరా సంఘం, మేదపల్లి, ఈదులపల్లి సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల మార్గౌట్ మరియు బేస్మెంట్ కంప్లీట్ అయిన వాటిని పరిశీలించనైనది అట్లాగే పెట్టి గ్రామంలో హరితహారం కింద మొక్కలు నాటించడం జరిగింది

## డెంగ్యూ నిర్మూలన మాసోత్సవాలను విజయవంతం చేయాలి




**ఆలమూరు, జూలై 1(అఖండ భూమి న్యూస్):**గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొల్పి డెంగ్యూ వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలని చొప్పెల్ల పీహెచ్సీ వైద్యాధికారులు ఎన్.లక్ష్మీ స్నేహ, బి.అనంత రామకృష్ణ అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా స్థానిక పీహెచ్సీలో పాటు ఆయుష్మాన్ మందిర్లో మంగళవారం భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈనెల ఒకటి నుంచి 31 వరకూ నిర్వహించే డెంగ్యూ వ్యాధి వ్యతిరేక మాసోత్సవాల ఆవశ్యకతను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రుబ్బురోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచించారు. దీనివల్ల క్రిమి, కీటకాలు దరి చేరవని, తద్వారా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల్లో ఆరోగ్య, ఆశ సిబ్బంది ప్రై డేను వివరిస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఆర్.బాలమణి,ఎల్డిసీ జితేంద్ర,ఫార్మసిస్ట్ సూర్యనారాయణ,స్టాఫ్ నర్సులు బషీరా,సంధ్య,పుష్ప,ఎల్టీ కుంతీదేవి,ఎఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్స్ ,ఆశ వర్కర్లు తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

ఎంఈఓ పి.బాల భాస్కరరావు




**వేపాడ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బానాది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన స్వామి మాస్టారి దంపతులను ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించడం జరిగిందని ఎంఈఓ పి.బాల భాస్కరరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి మాస్టారు పాఠశాల విద్యార్థులను విద్యాభివృద్ధిలో తీర్చిదిద్దడం పాఠశాలను అభివృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర గణనీయమన్నారు. ఆయన చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు.ఈ సందర్భంగా స్వామి మాస్టారు దంపతులను పూలమాలలువేసి దుస్సాలు వాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్టియు యూనియన్ నాయకులు తాడి రాంబాబు, ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు సిహెచ్ అర్జున రావు, యుటిఎఫ్ యూనియన్ నాయకులు ఆర్ రామ సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితాలపై అభ్యంతరాలుంటే తెలపాలి

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

తహసిల్దార్ జె. రాములమ్మ



**వేపాడ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** రానున్న సంస్థగత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తహసిల్దార్ జె. రాములమ్మ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే ఇప్పటి వరకు ఉన్న ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే అలాంటి వారిని గుర్తించి నిజమైన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే తొలగించడం జరుగుతుందన్నారు.అలాగే మండలంలో గల పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించామని, పోలింగ్ కేంద్రాల భవనాలు శిథిలావస్తలో ఉన్నట్లయితే కొత్త భవనాలకు మార్పులు చేయడం జరుగుతుందని, అలాంటివి మీ ప్రజాప్రతినిల దృష్టిలో ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే వివిధ పార్టీల ప్రజాప్రతినిధుల నాయకుల సూచనలు సలహాలను అనుసరించి రానున్న సంస్థ గత ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, వివిధ పార్టీల నాయకులు రుద్ర వెంకటరావు, ఆకుల సత్యనారాయణ, మంచిన అప్పలసూరి, నిరజోగి బంగారు నాయుడు,గోకాడ నాగభూషణం,దొగ్గ దేముడు నాయుడు, బాజంకి శ్రీనివాస్, చీపురుపల్లి రమణ,కొప్పల అప్పారావు,చప్ప దేముడు, దువ్వారి ఈశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 02-07-2025

# కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ

శిక్షణ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో

ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



**మడకశిర, జూలై 1 (అఖండ భూమి న్యూస్):** కూటమి పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ అందిందని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. మంగళవారం మడకశిరలో నిర్వహించిన ఉపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామితో పాటు ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..2024 ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో 95శాతం స్ట్రైక్ రేట్ తో, 164 స్థానాల్లో విజయ దుందుభి మోగించి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి పాలనతో ప్రజలకు సుపరిపాలన, స్వేచ్ఛ రెండూ లభిస్తున్నాయని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు.వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు హ క్కు స్వాతంత్ర్యం కోల్పోయారన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగించాల్సి వచ్చిందన్నారు. అరాచక పాలనను నిలదీసిన వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు, కక్షసాధింపులు, వేధింపులు, హత్యలు, ఆస్తుల విధ్వంసం వంటి దుర్మార్గాలకు వైసీపీ పాలకులు పాల్పడ్డారన్నారు. రాష్ట్ర మహిళల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందనీ రైతులు ఆత్మహత్యల బాట పట్టినా కనీసం నాటి పాలకులు పట్టించుకోలేదనీ విమర్శించారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారనీ. ఇలాంటి క్లిష్టతరమైన పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందన్నారు. వైసీపీ పాలకుల చేతిలో దోపిడీకి గురైన రాష్ట్ర ఖజానాను తిరిగి నింపేందుకు పెట్టుబడులను సాధించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందనీ కేవలం 365రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో 95 దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చి రూ.5.34లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు తెచ్చిన పెట్టుబడుల ద్వారా 4,73,000 ఉద్యోగాలను సాధించాం అన్నారు. వీటిలో మూడొంతులు రూ.3,19,217కోట్ల పెట్టుబడులు, 3,50,573 ఉద్యోగాలు రాయలసీమ ప్రాంతానికి, అక్కడి యువతకు కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అన్ని ప్రాంతాలకు అభివృద్ధి వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రమంతా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రచిస్తూ ముందుకు సాగుతోందన్నారు. నిలిచిపోయిన అమరావతి, పోలవరం పనులను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రభుత్వం శరవేగంగా పనులు జరుపుతోందన్నారు..కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సర కాలంలోనే సుపరిపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, సంక్షేమాన్ని కూడా అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ పాలకులు ప్రభుత్వం పై విషప్రచారం, కుట్రపూరిత కార్యక్రమాలతో ప్రజలను అయోమయానికి గురిచేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి అరాచక శక్తుల పట్ల కూటమి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలనీ కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టడంతో పాటు, రాష్ట్రాన్ని కూడా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలబెట్టడంలో ప్రతి కార్యకర్త, నాయకుడు తమ వంతు కృషిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన సేవలు అందించాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి తెలుగుదేశం కార్యకర్త కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్లు, డైరెక్టర్లు, 5 మండలాల కన్వీనర్లు, జనరల్ సెక్రటరీలు, బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, యూనిట్ కో కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, క్లస్టర్ కో కన్వీనర్లు, టీడీపీ జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కుటుంబ సాధికార సారధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి 128వ జయంతి వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న



**గొలుగొండ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ప్రభుత్వ పర్వదినంగా ఘనంగా నిర్వహించేందుకు అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో ఉన్న అల్లూరి స్మారక పార్క్‌లో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా పార్క్‌ను సందర్శించి,ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి,వేడుకల్లో జరిగే కార్యక్రమాలపై చర్చించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకలను అల్లూరి అభిమానులు, గ్రామస్తులు,పెద్దలు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఉత్సవంగా జరుపుకోవాలి.అన్ని ప్రభుత్వ శాఖలు ఈ కార్యక్రమంలో సమన్వయంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విజయనగరం రాజ్యసభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడును ఆహ్వానించినట్లు స్పీకర్ అయ్యన్న తెలిపారు. అల్లూరి స్మారక పార్క్ అభివృద్ధి కోసం అడగకముందే తన ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించినందుకు కలిశెట్టి అప్పలనాయుడుకు స్పీకర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌తో పాటు జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఇతర శాఖల అధికారులు పాల్గొననున్నారు.సమీక్షా సమావేశంలో చింతకాయల రాజేష్ (నర్సీపట్నం కౌన్సిలర్),ఆర్డీవో వి.వి. రమణ, ఇన్‌చార్జ్ టూరిజం జిల్లా అధికారి కే. మనోరమ,ఈవోఆర్డీ శ్రీనివాస్,ఎమ్మార్వో శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల నానిబాబు,మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు అల్లూరి సీతారామరాజు గొప్ప విప్లవ స్ఫూర్తిని, గిరిజన హక్కుల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే అవకాశంగా నిలుస్తాయని, అందరూ ఒక్కటై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పీకర్ కోరారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి

మాదాసు భాను ప్రసాద్.. వినతి



**చిలకలూరిపేట జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 3,4 తేదీలలో హర్యానా రాష్ట్రంలో జరగనున్న నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ లో పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ కు వ్రాసిన లేఖ ప్రతిని మున్సిపల్ చైర్మన్ కు అందజేశారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రీతిన ఉంటాయని ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కాలంలో డీజే సౌండ్ సిస్టం దాని వలన కలుగుతున్న అనర్థాలు, కోల్పోతున్న ప్రాణాలు గురించి చర్చించాలని కోరారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో ఓవైపు జనాభా పెరుగుదలతో నిత్యం సమస్యలు ఎదుర్కొంటూ ఉంటే ఇది చాలదన్నట్లుగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కూడళ్లను బ్లాక్ చేసి ఆధ్యాత్మిక, రాజకీయ, వ్యక్తిగత వేడుకలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇదే క్రమంలో అత్యవసర సర్వీసుల కొరకు ఉపయోగించే అంబులెన్స్ లు, వైద్యం కోసం వచ్చే పేషెంట్స్, ఉద్యోగస్తులు, పనులకు వెళ్లేవారు, మరి ముఖ్యంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతుంటే, మరోపక్క కొద్దిమంది అవగాహన రాహిత్యంతో ప్రధాన కూడళ్లలో, నేషనల్ హైవేస్ పై, మరి ముఖ్యంగా కార్నర్ పాయింట్స్ లో నిత్యం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అనేకమంది మరణాలకు కారణమవుతున్నారని అన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఇటువంటి జాడ్యం లేదని, మన రాష్ట్రంలో కనీసం నియంత్రణ కొరకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జరగనున్న రెండు రోజులు కాన్ఫరెన్స్ లో సమస్యల పరిష్కారానికి పటిష్టమైన పాలసీస్ రూపొందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా ఫర్నిచర్ అధినేత షేక్ ఖాదర్, సాప వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లో విద్యార్థులకు ఒక్కొక్కరి ఖాతాలో రూ.6000 నగదు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 1 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలతోపాటు గత టీడీపీ హయాంలో అమలు చేసిన పథకాలను సైతం ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పటికే విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం పథకంను అమలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థుల కోసం మరో పథకాన్ని ప్రారంభించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 'స్కూల్ ట్రావెల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం'కు శ్రీకారం చుట్టబోతుంది. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు రూ.6,000/ అకౌంట్‌లో జమ చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా మరొక కార్యక్రమాన్ని ప్రారంభించబోతోంది ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థి యొక్క స్కూలు ఒక కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్నట్లయితే ఆ విద్యార్థులకు ట్రావెల్ అసిస్టెంట్ కింద ఏడాదికి రూ.6,000 రూపాయలు విద్యార్థి యొక్క తల్లిదండ్రుల అకౌంట్లో జమ చేసే విధంగా కొత్త కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశంప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్స్ తగ్గించడం ప్రభుత్వ పాఠశాలలో పిల్లల యొక్క హాజరు శాతాన్ని పెంచడం. విద్యార్థుల యొక్క అడ్మిషన్స్ ని ప్రభుత్వ పాఠశాలలో పెంచడం. తల్లిదండ్రులపై పడుతున్న రవాణాచార్జీల భారాన్ని తగ్గించడం

అర్హతలు: విద్యార్థి ఇంటి నుంచి స్కూల్‌కి మధ్య దూరం ఒక కిలోమీటర్ కంటే ఎక్కువ ఉన్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు.

మొదటగా పైలెట్ ప్రాజెక్టు : తొలుత పది జిల్లాల్లో పైలెట్ ప్రోగ్రాం కింద ప్రారంభించి సుమారు 600 పాఠశాలలు, 10,000 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

**నగదు జమ:** విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఖాతాలకు డబ్బులు డైరెక్ట్ ట్రాన్స్ఫర్ చేయబడతాయి.

**పర్యవేక్షణ:** "సమగ్ర శిక్ష అభియాన్"

అమలు చేసే విధానం: ఇకపోతే జూలై నెల 5న విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మెగా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఈ ప్రోగ్రాంపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇదే సమావేశంలో విద్యార్థులను ఆటో లేదా పబ్లిక్ బస్సుల ద్వారా తరలించే అంశంపై స్పష్టత ఇవ్వనున్నారు. ఫ్రీ బస్ పాస్ సైతం ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులో ఉండే స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌ను ఆర్టీసీ కల్పిస్తుంది. ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యానికి దరఖాస్తు చేసుకోవడానికి buspassonline.apsrtconline.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 12 ఏళ్లలోపు విద్యార్థులు, 15 ఏళ్లలోపు బాలికలకు బస్సు పాస్ ఉచితం 20 కి.మీ పరిధిలో ప్రయాణించే విద్యార్థులకు ఉపయోగకరం స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్ విద్యార్థి యొక్క ఆధార్ కార్డు విద్యార్థి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ విద్యార్థి ఒక డేటా స్కూల్ హెడ్మాస్టర్ ద్వారా ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.

# ప్రజలతో మమేకమయ్యేందుకే ఇంటింటా సుపరిపాలన...

టిడిపి సీనియర్ నేత: పర్వత సురేష్..



**శంఖవరం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుని, ప్రజలకు ఇది మంచి ప్రభుత్వమంటూ సువరిపాలన అందించడంతో ఇంటింటా సుపరిపాలన... తొలి అడుగు కార్యక్రమాన్ని 30 రోజులపాటు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ తెలిపారు. మండల కేంద్రం శంఖవరంలోని సురేష్ స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు శంఖవరం మండలంలోని గ్రామాల్లో ఇంటింటా సుపరిపాలన... తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి కూటమి నేతలు, శ్రేణులు తిరుగుతూ ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పదకాలను వివరిస్తామన్నారు. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, అన్నా క్యాంటీన్ ఇప్పటికే అమలు చేయగా, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు త్వరలోనే ప్రజలకు అందుతాయని, రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పారద్రోలేందుకు ఎన్నో కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయులు కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు చాలా వరకు ఇప్పటికే నెరవేర్చిందని, ఇంకనూ ఏమైనా సమస్యలు, తప్పిదాలు ఉంటే తెలుసుకుని వాటిని సరిచేసేందుకు, ఇంకనూ ప్రజానీకానికి ఏమి చేయాలనే దానిపై ఆలోచన చేసేందుకే కూటమి ప్రభుత్వం ఇంటింటా సుపరిపాలన... తొలి అడుగు కార్యక్రమం చేపడుతుందన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపిన నేత నరేంద్ర మోడి, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ తన భర్త దివంగత వరుపుల రాజా మరణానంతరం రాజాను నమ్ముకున్న పార్టీ శ్రేణులను, రాజా అభిమానులకు కాపాడుకునేందుకు తన దుఃఖాన్ని, కుటుంబాన్ని సైతం పక్కకు పెట్టి, నియోజకవర్గం ప్రజలకు అండగా నిలిచి, ప్రత్తిపాడు నియోజకవర్గం మెజార్టీలో మూడు దశాబ్దాల చరిత్రను తిరగరాసి విజయకేతనం ఎగురవేసారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజల సమన్వయంతో అభివృద్ధి చేస్తూ, ప్రజల మన్ననలు సత్యప్రభ అందుకుంటున్నారన్నారు. శంఖవరం మండలంలోని గత వైసిపి పాలనలో కనీసం అభివృద్ధికి నోచుకోకుండా కలగా మిగిలిపోయిన ఎన్నో పనులను సాధించి, సత్యప్రభ అభివృద్ధి చేసి, కూటమి కార్యకర్త ప్రతీ ఒక్కరూ కాలర్ ఎగురవేసేలా సత్యప్రభ అభివృద్ధి బాట పట్టించి, ఒక ధీర వనితగా నిలిచారన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే సత్యప్రభ పాలనపై వచ్చిన సర్వేపై మీడియా మిత్రుడు ప్రశ్నించగా సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభకు వచ్చిన మంచి పేరు, ఆమె చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఎవ్వరో చేయించిన సర్వేను పార్టీ కార్యకర్తలుగాని, పార్టీ అధిష్టానం గాని, ప్రజలు గాని విశ్వసించడం లేదన్నారు. నియోజకవర్గం ప్రజలు, టిడిపి కేడర్ ఎమ్మెల్యే సత్యప్రభతోనే ఉన్నారన్నారు. జిల్లాలోనే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపే దిశగా ఎమ్మెల్యే సత్యప్రభ కృషి చేస్తుందన్నారు. త్వరలో చేపట్టే సుపరిపాలన... తొలి అడుగులో పార్టీ శ్రేణులంతా పాల్గొని ఆనందోత్సాహాలు, సంతోషంతో జరుపుకోవాలన్నారు.

# వృద్ధుల జీవితాల్లో భరోసా నింపుతున్న ఎన్టీఆర్ భరోసా

టీడీపీ సీనియర్ నేత: పర్వత సురేష్





**శంఖవరం జూలై 1 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వృద్ధులకు ప్రతీ నెల 1న అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు నింపి, భరోసా కల్పిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో మంగళవారం ప్రభుత్వం అందిస్తున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నేత పర్వత సురేష్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ 1వ తేది ప్రతీ ఒక్కరి జీవితాల్లోనూ బడ్జెట్ నింపే తేది అని, దీని కోసం ఎందరో ఎదురుచూపులు చూస్తారని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే 1న గాని, లేదా ఒక రోజు ముందుగా గాని ఫించను అందించి ఆదుకుంటున్నారన్నారు. ఇది కూటమి ప్రభుత్వం, మంచి ప్రభుత్వమని, ప్రజల అవసరాలు తీర్చే సుపరిపాలన అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు చింతనీడి కుమార్, బొర్రా వరప్రసాద్, బొర్రా లచ్చబాబు, జట్లా శ్రీను, రౌతు శ్రీను, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతాలాంబ

# గణపవరం బొడ్డురాయి మహోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్...

ఘన స్వాగతం పలికిన గణపవరం గ్రామస్తులు





**చిలకలూరిపేట జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో వైభవంగా, కన్నుల పండుగగా గణపవరం బొడ్డురాయి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు.గణపవరం గ్రామస్తులు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కు,మర్రి రాజశేఖర్ కు ఇరువురికి ఘన స్వాగతం పలికారు.గణపవరం గ్రామంలో అత్యంత కోలాహాలంగా, గ్రామ ప్రజలందరూ కలిసి శ్రీ సీతాలాంబ బొడ్డురాయి 15 వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు,శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో వలేటి హిమంతరావు, నాగభూషణం, చిట్టి బాబు, నార్నె హరిబాబు, నూతలపాటి శ్రీనివాసరావు సలిసం శ్రీనివాసరావు. గడిపూడి దశరధరామయ్య. డాక్టర్ కొల్లా అమర్. నాయుడు రమేష్. తదితరులు పాల్గొన్నారు

# నాదెండ్ల డీటీగా షేక్ సల్మాన్



**చిలకలూరిపేట జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల ఉప తహశీల్దారుగా షేక్ సల్మాన్ నేడు బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి ఆయన నాదెండ్లకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సల్మాన్ ను తహశీల్దార్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది అభినందించారు. అదే సమయంలో తహశీల్దార్ ను కలవడానికి వచ్చిన మండలంలోని కూటమి నేతలు సల్మాన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బదులుగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన కూటమి నేతలు

**చిలకలూరిపేట జూలై 1 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల తహశీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్. చంద్రశేఖర్ ను మండలంలోని కూటమి పార్టీల నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గ్రామాల వారీగా నేతలను పరిచయం చేశారు. అనంతరం తహశీల్దారును దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. రెవిన్యూ సేవలు రైతులకు, అర్జీదారులకు సకాలంలో అందేలా చూడాలని వారు ఆయనను కోరారు. కార్యాలయానికి వచ్చే వారికి సాధ్యమైనంత తక్కువ సమయంలో సమస్య పరిష్కారం అయ్యేలా చూడాల్సిందిగా ఆయనకు సూచించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. తహశీల్దారును కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల పిఏసీఎస్ మాజీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, చిలకలూరిపేట పురపాలక సంఘం టీడీపీ పక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు గుఱ్ఱం నాగ పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు మురుకుట్ల సాంబశివరావు, రామాంజనేయులు, అల్లం సాంబశివరావు, చుండు అనిల్, సాయి, ఇతర నాయకులు ఉన్నారు.

# బాపట్ల మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

మోకాళ్లపై వినూత్న నిరసన






**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో జులై 1 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల పట్టణ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని దేశ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి నిరసనలలో భాగంగా మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు అనంతరం జులై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీస్ అందించడం జరిగింది బాపట్ల పట్టణ యూనియన్ అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ.....లి ఇంజనీరింగ్ (వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్,టౌన్ ప్లానింగ్,కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికుల జీతాలు పెంచాలని,మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు 17 రోజులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న ఆందోళన ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు,ఇంజనీరింగ్ (వాటర్ ,పార్క్ స్ట్రీట్ లైట్, వెహికల్ డిపో మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్ల జీతాలు పెంచాలని అలాగే ఆప్కాస్ లో పనిచేస్తున్నటువంటి ప్రతి కార్మికుడికి తల్లికివందనం పథకం వర్తింపచేయాలని, సంక్షేమ పథకాలన్నీ కూడా మున్సిపల్ కార్మికులందరికీ వర్తింప చేయాలని గత ప్రభుత్వ కాలంలో చేసినటువంటి 17 రోజుల సమ్మెకు సంబంధించిన జీవోలు విడుదలచేయాలని అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,జీవో నెంబర్ 36 ప్రకారం 24,500 వేతనం అమలు చేయాలని అన్నారు,12వ పిఆర్సి అమలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు కె. శరత్, బాపట్ల మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు హరిబాబు, అంకారావు, రత్నం, నాని,నిర్మల తదితరులు పాల్గొన్నారు

# ఎవడు నన్ను ఆపేది...?

## లక్ష్మీనగరం గ్రామానికి నేనే కింగ్..?

## గ్రామ ప్రజలను రెచ్చగొడుతున్న మాజీ జెడ్పిటిసి..

## పోలీసుల మాటలు పెడచెవి న పెట్టిన మాజీ జెడ్పిటిసి..







**వెల్దుర్తి జులై 0 1 (అఖండ భూమి) :** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో మాజీ జెడ్పిటిసి దేశాయి సమీర్ కుమార్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టి అధికార పార్టీ నాయకులకు సవాలు విసురుతున్న వైనం మంగళవారం లక్ష్మీ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో వైయస్సార్సీపి కార్యకర్తలను పోగుచేసుకొని లక్ష్మీనగరం గ్రామంలో హల్ చల్ సృష్టించేందుకు శ్రీకారం చుట్టినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామంలో హై స్కూల్ నిర్మాణం పెండింగ్ లో ఉన్నందువలన నా సొంత ఖర్చులతో పూర్తి చేస్తానని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి కుమార్ రెడ్డి గ్రామంలో ఊరు జనాన్ని వెంటపెట్టుకొని అధికారాన్ని చలామణి చేసేందుకు సిద్ధమయ్యాడు. గ్రామంలో గుంపులు గుంపులుగా జన సమీకరణను ఏర్పాటు చేసి దాడులు చేసేందుకు సిద్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. పాత్రికేయుల ముందర నన్ను ఆపేది ఎవరు అని సవాలు విసిరారు. దీంతో కొంత ఉధృతత వాతావరణం ఏర్పడింది. హై స్కూల్ ఆవరణం నందు పట్టుడు కట్టెలు ఏర్పాటు చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. గ్రామంలో ఏదో ఒకటి అలజడి సృష్టించి వైయస్సార్సీపి ఉన్నతిని చాటుకున్నందుకే ఇలా చేస్తున్నాడని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ప్రశాంతత వాతావరణం ఉండాలని కోరగా గ్రామంలో ఎవరు కూడా ఘర్షణలకు దిగేందుకు సిద్ధపడలేదు. పోలీసులు పలుమార్లు చెప్పినప్పటికీ వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ జెడ్పిటిసి దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి సశేమిర అన్నారు. లక్ష్మీనగరం గ్రామంలో నేను చెప్పినదే వేదం అన్నట్లుగా వైఎస్ఆర్సిపి నాయకుడి వ్యవహారం అద్దం పట్టినట్లుగా ఉంది. అనంతరం పోలీస్ ఉన్నత అధికారుల నుండి సమాచారం రావడంతో వైఎస్ఆర్సిపి కి చెందిన తన వర్గం అనుచరులతో తన స్వగృహానికి సామరస్యంగా వెళ్లడం జరిగింది. విద్యార్థుల సౌకర్యార్థం కోసం స్కూల్ కు సంబంధించిన మౌలిక సదుపాయాలు విద్యార్థులకు ప్రభుత్వం తరపున రూపకల్పన చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# అల్లుగుండు గ్రామంలో మొహరం వేడుకలు

**వెల్దుర్తి జులై 0 1 (అఖండ భూమి) :** మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో గురువారం మొహరం వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు షేక్ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు మొహరం వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సందడితో గురువారం రాత్రి నుండి తెల్లవారుజామున వరకు అగ్నిగుండం వెలుగుతుంది. ఈ గుండం నందు ప్రతి ఒక్కరు సంబరాలు జరుపుకుంటారు. మొహరం సందర్భంగా భక్తులు కాయ కర్పూరం దస్తగిరయ్య స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ వేడుకలకు మేళ తాళాలతో భాజా భజంత్రీలతో ఇంటింటికి పూల సూసికాలతో స్వామి వారి దగ్గరికి వెళ్తారు. ఈ మొహరం వేడుకలకు చుట్టుముట్టు గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి వచ్చి సంబరాలు చేసుకుంటారు. చిన్న పీర్ల సంబరాలు గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి చిన్న పీర్ల సంబరాలు మొదలుపెట్టడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ పేర్ల కు చావిడి లేకపోవడంతో మరుగున పడింది. చావిడి గ్రామస్తులు ఏర్పాటు చేయడంతో మరల చిన్న పీర్ల స్వాములకు సంబరాలు చేసుకోవడం మొదలుపెట్టడంతో గ్రామంలో ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం రాష్ట్ర మంత్రి టి.జి భరత్





## రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు అర్బన్ జూలై 01 (అఖండ భూమి) :** కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రి టి.జి భరత్.. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, కర్నూలు తహసిల్దార్ వెంకట రమేష్, అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విధంగా కర్నూల్లో కూడా పంపిణీ చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. నగరంలోని పంప్ హౌస్ సమీపంలో ఉన్న గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన వారికి స్థలాలు లేవని చాలా మంది తన దృష్టికి తీసుకువచ్చారని.. ఈ వివరాలు తీసుకొని పట్టాలు ఉన్నప్పటికీ స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని చెప్పారు. అలాగే బుధవారపేట ప్రాంతంలో నివాసితుల వివరాలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. 2014కి ముందు ఈ.తాండ్రపాడులో పట్టాలిచ్చిన ప్రాంతంలో స్థలాలు గుర్తించలేని పరిస్థితి నెలకొందని..ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి టి.జి భరత్ అన్నారు. వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల డాటెడ్ ల్యాండ్ పోలీసు వారి దగ్గర నుండి కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకోవటానికి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఏ,బి,సి క్యాంప్ ల ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి చదును చేయాలని ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిం చుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

# జిల్లాలోని 2,36,640 మందికి రూ.102.89 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత





**కర్నూలు ప్రతినిధి జూలై 01 (అఖండ భూమి) :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జూలై మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 36 వేల 640 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.102.89 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో లక్ష్మమ్మ, సుంకన్న, మాసమ్మ, సత్యం, వెంకటస్వామి లకు వృద్ధాప్య పెన్షన్,లక్ష్మీదేవి, కుసుమకుమారి, వెంకటలక్ష్మి లకు వితంతువు పెన్షన్, హనుమన్న, మద్దయ్య లకు వైకల్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు... పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళు అయినట్లయితే ఇంటి పట్టా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటివరకు ఇంటి పట్టా కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... అక్కడే ఉన్న కొంతమంది ప్రజలు కాలువలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రంచనుగా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం...

## మంత్రి టి.జి. భరత్...





**కర్నూలు రూరల్ జూలై 1 (అఖండ భూమి) :** రాష్ట్రంలో రంచనుగా ప్రతి నెలా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో కి తెస్తున్నాం అని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు పట్టణ కె.సి. కెనాల్ ప్రక్కన స్వామి రెడ్డి నగర్ లో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ కె.యి.వరలక్ష్మీ- రూ4000,కె.లక్ష్మీ దేవి-రూ4000,సి.నాగలక్ష్మి-రూ6000,షేక్షావలి రూ6000,మెహబూబ్ భాష-రూ6000,లతీఫ్ ట్రాన్స్ జెండర్-రూ4000 లకు వారి ఇంటి వద్ద కు వెళ్లి చేశారు. వృద్ధాప్య పెన్షన్ 4వేలు,వికలాంగ పెన్షన్లు 6వేలు చొప్పున దాదాపు 35 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అందరి ఇళ్లకు వెళ్లి పెన్షన్లను ఒకటవ తారీఖున మీ దగ్గర కు వచ్చి పంపిణీ చేస్తున్నామని , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని , ఒకటవ తారీకు సెలవు ఉంటే ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రమంతటా అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే ఆహారం అందిస్తున్నామని తెలియజేశారు. చదువుకుంటున్న పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి కుటుంబము లో ఎంతమంది పిల్లలు కలిగి ఉన్నారో అంత మందికి తల్లికి వందనం అమలు చేసి సొమ్మును అందజేస్తున్నామని, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచితంగా బస్సు సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ఒకే ఇంటిలో తల్లికి వందనం అందుకున్న ఐదు మంది పిల్లలు మరియొక చోట ముగ్గురు పిల్లలు తల్లికి వందనం అందుకున్న వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గత ప్రభుత్వం కుటుంబంలో కేవలం ఒక విద్యార్థికి మాత్రమే సొమ్ము చెల్లించేదని తెలిపారు.పిల్లలకు యూనిఫారం, పాఠశాల పుస్తకాలు తదితరులు కూడా ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, 16 వార్డు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి విజయ కుమారి , 8 వార్డు కార్పొరేటర్ పరమేశ్వర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.